# నిజం చెపుతాం
Nijam Cheputham
తెలుగు దినపత్రిక

నిజం News Voice of Truth

సూర్యాపేట | శనివారం | 29-03-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక: 22 | పేజీలు: 4 | వెల: రూ.1/-


### నా లైఫ్ నా ఇష్టం... నేనిలాగే ఉంటా

ప్రముఖ నటి సమంత ఆస్ట్రేలియాలోని సిడ్నీ నగరంలో సందడి చేస్తున్నారు. అక్కడ జరుగుతున్న భారతీయ చలన చిత్రోత్సవంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. సమంత తన జీవిత దృక్పథం గురించి కొన్ని వ్యాఖ్యలు చేశారు.

## మరో మారు ప్రధాని విదేశి పర్యటన

### థాయ్‌లాండ్, శ్రీలంకలో మోదీ పర్యటన



**న్యూఢిల్లీ,మార్చి 28: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ థాయ్‌లాండ్ , శ్రీలంక పర్యటన షెడ్యూల్ ఖరారైంది. ఏప్రిల్ 3 నుంచి 6 తేదీ వరకూ ఆయన పర్యటను ఉంటుందని విదేశాంగ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది.**

థాయ్‌లాండ్ ప్రధానమంత్రి పేటోంగ్టార్న్ ఆహ్వానం మేరకు థాయ్‌లాండ్ వెళ్తున్న మోదీ.. ఏప్రిల్ 3,4 తేదీల్లో బ్యాంకాక్‌లో జరిగే 'బే ఆఫ్ బెంగాల్ ఇనీషియేటివ్ ఫర్ మల్టీ సెక్టోరల్ టెక్నికల్ అండ్ ఎకనామిక్ కోఆపరేషన్' సదస్సులో పాల్గొంటారు. కొత్తగా ప్రకటించిన "మహాసాగర్ పాలసీ" కింద ప్రాంతీయ సహకారాన్ని పెంపొందించాలనే భారత్ విజన్‌కు అనుగుణంగా పీఎం పర్యటన సాగనుంది. ప్రధాన మంత్రి థాయ్‌లాండ్‌లో పర్యటించనుండటం ఇది మూడోసారని కేంద్ర విదేశాంగ శాఖ (ఎంఈఏ) తెలిపింది. థాయ్ లాండ్, శ్రీలంకలో ప్రధాని పర్యటించనుండటం, 6వ బిమ్‌స్టెక్ సదస్సులో పాల్గొనడం ద్వారా ఫస్ట్ నైబర్‌హుడ్ పాలసీ, యాక్ట్ ఈస్ట్ పాలసీ, మహాసాగర్ విజన్, ఇండో-పసిఫిక్ విజన్‌లపై భారత్‌కు ఉన్న కమిట్‌మెంట్‌ను చాటుతుందని పేర్కొంది.

## కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకృతి వినాశనానికి పాల్పడుతోంది

### - బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్

- అక్కడ 400 ఎకరాల భూమిని అమ్మడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నా: కేటీఆర్
- సీఎం రేవంత్ రెడ్డి ప్రకటనను తప్పుబట్టిన కేటీఆర్
- విశ్వవిద్యాలయ ప్రాంగణంలో వృక్ష, జంతు జాతుల ఉనికిని గుర్తు చేసిన కేటీఆర్
- కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకృతి వినాశనానికి పాల్పడుతోందని విమర్శ
- వెంటనే నిర్ణయం వెనక్కి తీసుకోవాలని కేటీఆర్ డిమాండ్



**కంచే-గచ్చిబౌలిలో 400 ఎకరాల ప్రభుత్వ భూమిని అమ్మేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, దీన్ని తాను వ్యతిరేకిస్తున్నానని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా వేదికగా తన నిరసనను వ్యక్తం చేశారు.. ఈ భూమిని అమ్మడం ద్వారా పర్యావరణానికి తీవ్ర నష్టం వాటిల్లుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో చేసిన ప్రకటనను కేటీఆర్ తప్పుబట్టారు. ఆ భూమిలో ఎటువంటి జంతువులు లేవని సీఎం చేసిన ప్రకటన వాస్తవం కాదని ఆయన అన్నారు.**

హైదరాబాద్,మార్చి28,(నిజం చెపుతాం) "హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ (హెచ్ సీయూ) ప్రాంగణంలో 700లకు పైగా పుష్ప వృక్ష జాతులు, అనేక రకాల ప్రాణులు, సరీసృపాలు, ఇంకా 200లకు పైగా పక్షి జాతులు నివసిస్తున్నాయి. అంతేకాకుండా, ఆ ప్రాంతంలోని శిలా నిర్మాణాలు బిలియన్ సంవత్సరాల చరిత్రను కలిగి ఉన్నాయి" అని కేటీఆర్ పేర్కొన్నారు. ఈ ప్రాంతం పర్యావరణపరంగా ఎంతో ముఖ్యమైనదని ఆయన నొక్కి చెప్పారు.తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం పట్ల కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒకవైపు ప్రకృతి రక్షణ గురించి మాట్లాడుతున్న ప్రభుత్వం, మరోవైపు ప్రకృతిని నాశనం చేసేందుకు సిద్ధం కావడం విడ్డూరంగా ఉందని ఆయన అన్నారు. "ఈ భూమిని వాణిజ్య కేంద్రంగా మార్చి, భారీ భవనాలు, షాపింగ్ మాల్స్ నిర్మించేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. ఇది నగర భవిష్యత్తును ప్రశ్నార్థకం చేస్తుంది" అని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అవివేకపు విధానాన్ని వెంటనే విరమించుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో పర్యావరణ పరిరక్షణకు తీసుకున్న చర్యలను కేటీఆర్ గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం అభివృద్ధి పేరుతో పర్యావరణాన్ని నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. ఈ భూమి అమ్మకం వెనుక ఉన్న ప్రభుత్వ ఉద్దేశాలను ప్రశ్నించారు.

## మయన్మార్, థాయిలాండ్‌లలో... భారీ భూకంపం...

### మయన్మార్ భూకంపంలో 182కి పెరిగిన మృతుల సంఖ్య

### మయన్మార్ లో 7.7 తీవ్రతతో భూకంపం

### మయన్మార్ లో ఒక్కరోజే మూడు వరుస భూకంపాలు





**న్యూఢీల్లీ,మార్చి28,(నిజం చెపుతాం) మయన్మార్ లో ఇవాళ 7.7 తీవ్రతతో సంభవించిన భారీ భూకంపం విలయం సృష్టించింది. భారీ భవనాలు సైతం నేలమట్టం అయ్యాయి. మయన్మార్ లో పలు చోట్ల రోడ్లు బీటలు వారాయి. ఒక్కరోజులోనే మూడు వరుస భూకంపాలు ఈ చిన్న దేశాన్ని వణికించాయి. మయన్మార్ లో భూకంపం కారణంగా ఇప్పటివరకు 182 మంది మృతి చెందారు. భవనాల శిథిలాల్లో చిక్కుకుని 370 మంది గాయపడ్డారు. సహాయ చర్యలు కొనసాగుతున్నాయి. క్షేత్రస్థాయి పరిస్థితుల దృష్ట్యా మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. అటు, థాయిలాండ్, బంగ్లాదేశ్ లోనూ నేడు భూకంపాలు వచ్చాయి. రిక్టర్ స్కేలుపై వీటి తీవ్రత 7.3గా నమోదైంది.**

## మోడల్ కాలనీ ఇల్లు త్వరగా పూర్తి చేయాలి

### మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి..

- ఉగాది పండుగ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా సన్నబియ్యం పథకాన్ని ప్రారంభం
- మోడల్ కాలనీ ఇళ్ళను పరిశీలిస్తున్న మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి
- దేశంలో ఇంతకన్నా గొప్ప సంక్షేమ పథకం లేదు



హుజూర్‌నగర్, మార్చి 28( నిజం చెపుతాం) : మోడల్ కాలనీ ఇళ్లను వెంటనే పూర్తిచేయాలని మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదేశించారు. శుక్రవారం పట్టణంలో మోడల్‌కాలనీని, ఆదివారం నిర్వహించే సీఎం రేవంతరెడ్డి సభకు సంబంధించిన స్థలాన్ని పరిశీలించారు. అనంతరం మంత్రి తన క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉగాది పండుగ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా సన్నబియ్యం పథకాన్ని ప్రారంభిస్తున్నందున పట్టణంలోని రాజీవ్‌గాంధీ ప్రాంగణంలో సభను నిర్వహిస్తున్నామన్నారు. దేశంలో ఇంతకన్నా గొప్ప సంక్షేమ పథకం లేదన్నారు. రాష్ట్రంలో అద్భుతమైన ఈ పథకాన్ని హుజూర్‌నగర్‌లో ప్రారంభించడం ఎంతో గర్వంగా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నీ అమలుచేసి తీరుతుందన్నారు. దేశంలో ఈ పథకం ఒక మైలురాయిగా నిలిచిపోతుందన్నారు. కొత్త రేషన్‌కార్డుదారులకు కూడా సన్నబియ్యం అందిస్తామన్నారు. మోడల్ కాలనీ ఇళ్లను వేగంగా పూర్తి చేయాలన్నారు. ఉగాది రోజున పేదలకు పంపిణీ చేయాలని నిర్ణయించామన్నారు. రాష్ట్రంలోనే మోడల్‌కాలనీ అతిపెద్దదన్నారు. కార్యక్రమంలో కలెక్టర్ తేజ్‌సనందలాల్ పవార్, ఐజీ సత్యనారాయణ, ఎస్పీ నర్సింహ, ఏఎస్పీ మేకా నాగేశ్వరరావు, అదనపు కలెక్టర్ రాంబాబు, ఆర్డీవో శ్రీనివాసులు, డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి, తహసీల్దార్ నాగార్జునరెడ్డి, కమిషనర్ శ్రీనివాసరెడ్డి, సీఐ చరమందరాజు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డికి అరుదైన గౌరవం...

### అత్యంత శక్తిమంతుల జాబితాలో చోటు..



హైదరాబాద్,మార్చి28,(నిజం చెపుతాం) దేశంలోనే అత్యంత శక్తిమంతుల జాబితాలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి చోటు దక్కింది. 2025 సంవత్సరానికి ద ఇండియన్ ఎక్స్‌ప్రెస్ వంద మంది అత్యంత శక్తిమంతుల జాబితా విడుదల చేసింది. అయితే ఈ జాబితాలో సీఎం రేవంత్ రెడ్డికి 28వ స్థానం దక్కింది. 2024సంవత్సరానికి ద ఇండియన్ ఎక్స్‌ప్రెస్ 100 మంది అత్యంత శక్తిమంతుల జాబితాలో 39వ స్థానంలో నిలవగా ఈ ఏడాది 11స్థానాలు ఎగబాకి 28వ స్థానానికి నిలిచారు.

## వేదికపై కరాటే చేసిన మంత్రి పొన్నం, స్పీకర్ గడ్డం ప్రసాద్...



హైదరాబాద్,మార్చి28,(నిజం చెపుతాం) హైదరాబాదులోని గచ్చిబౌలిలో 4వ కియో కరాటే ఛాంపియన్ షిప్ ప్రారంభమైంది. ఈ మార్షల్ ఆర్ట్స్ ఈవెంట్ ప్రారంభోత్సవంలో తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్, మంత్రి పొన్నం ప్రభాకర్, టీపీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. కరాటే డ్రెస్ లు వేసుకున్న స్పీకర్ గడ్డం ప్రసాద్, మంత్రి పొన్నం... వేదికగా సరదాగా స్పేరింగ్ చేశారు. అనంతరం నవ్వుతూ ఆత్మీయంగా ఆలింగనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో వారిద్దరికీ టోర్నీ ఆర్గనైజర్స్ గౌరవ బ్లాక్ బెల్టులు, సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. దీనికి సంబంధించిన వీడియో వైరల్ అవుతోంది.

## కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు గుడ్ న్యూస్

- ప్రధాని మోదీ అధ్యక్షతన నేడు కేంద్ర కేబినెట్ భేటీ
- కేంద ప్రభుత్వ ఉద్యోగులకు 2 శాతం డీఏ పెంపు
- తాజా పెంపుతో 53 నుంచి 55 శాతానికి పెరిగిన డీఏ

**న్యూఢీల్లీ,మార్చి28,(నిజం చెపుతాం) కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఎన్డీయే సర్కారు శుభవార్త చెప్పింది. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు డీఏ 2 శాతం పెంచుతున్నట్టు నేడు వెల్లడించింది. ఇవాళ ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన కేంద్ర కేబినెట్ సమావేశమైంది. ఉద్యోగులకు డీఏ పెంచుతూ ఈ మంత్రివర్గ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. తాజా పెంపుతో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల డీఏ 53 శాతం నుంచి 55 శాతానికి పెరిగింది. అటు, రూ.22,919 కోట్లతో పీఎల్ఐ పథకానికి కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది**

## దాశవ్వకు అండగా ఉంటా



**- గుడిమల్కాపురం మాజీ ఎంపిటిసి బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు శివరాత్రి కవిత విద్యాసాగర్**

సంస్థాన్ నారాయణపురం,మార్చి28,(నిజం చెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన వృద్ధురాలు దాశవ్వకు గత ఎనిమిది నెలల నుండి వృద్ధాప్య పింఛన్ నిలిచిపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకున్న గుడిమల్కాపురం మాజీ ఎంపిటిసి బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు శివరాత్రి కవిత విద్యాసాగర్ దాశవ్వకు రూ.10,000 పది వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు తెలంగాణ బిక్షం,ప్రధాన కార్యదర్శి ఎడ్ల సత్తయ్య,ఉప్పల శ్రీను,రాసాల వెంకటేష్,చిలువేరు శంకర్,జనగాం నరసింహ్మా,సంద శ్రీకాంత్,సాయికిరణ్ పాల్గొన్నారు.

## నేతాజీ యువజన సమాఖ్య ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం






సంస్థాన్ నారాయణపురం,మార్చి28, (నిజం చెపుతాం):యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో నేతాజీ యువజన సమాఖ్య ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని నారాయణపురం గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేతాజీ యువజన సమాఖ్య ఆధ్వర్యంలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం సంతోషంగా ఉంది అన్నారు.ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి ప్రజల దాహార్తిని తీర్చినందుకు నేతాజీ యువజన సమాఖ్య సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు ఎండి అక్బర్ అలీ,పందుల కార్తీక్ గౌడ్,మొగుదాల ప్రదీప్,జనగాం నర్సింహ్మా,మొగుదాల సత్తయ్య,మురరిశెట్టి వెంకటయ్య,ఏపూరి సతీష్,కొండ శ్రీనివాస్,ఉప్పల నాగరాజు,కొండ శ్రీకాంత్,ఎస్ కే పాషా,కారోబర్ ముత్యాల చంద్రకాంత్,బైకని నరేందర్,చిలివేరు శంకర్,రేవనపల్లి బిక్షం,రావుల ఆటో అంజి,తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి సన్న బియ్యం అందజేస్తమనడం సంతోషకరం

**- కాంగ్రెస్ పార్టీ నారాయణపురం మండల సీనియర్ నాయకులు ఎండి అక్బర్ అలీ**



సంస్థాన్ నారాయణపురం,మార్చ్28,(నిజం చెపుతాం):తెలంగాణ రాష్ట్రంలో పేద ప్రజల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ కార్డులో ఉన్న ప్రతి ఒక్కరికి 6 ఆరు కేజీల చొప్పున సన్న బియ్యం అందజేస్తామని పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,తెలియజేయడం ఈనెల 30న హుజూర్ నగర్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని తెలియజేయడం తెలంగాణ రాష్ట్ర ప్రజలకు సంతోషకరమని నారాయణపురం మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి అక్బర్ అలీ తెలియజేశారు.ఈ నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పింది చేస్తుందని చెసేదే చెబుతుందని,రాజీవ్ యువ వికాస్ పథకాన్నికూడా నిరుద్యోగ యువత వారి యొక్క అర్హతను బట్టి దరఖాస్తులు చేసుకోవాలని,కాంగ్రెస్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆయన పార్టీ కార్యకర్తలకు తెలియజేశారు.

## తహసీల్దార్ ను సత్కరించిన.. ఇంజ మహేష్ మాదిగ మాదిగ

రాజపేట,మార్చి28(నిజంచెపుతాం) రాజపేట మండల నూతన తహసీల్దారు గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన ఇ. అనిత ని శుక్రవారం ఎం ఈ ఎఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు ఇంజ మహేష్ మాదిగ మరియాపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలిపి,భారత రాజ్యాంగాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సగ్గు లక్ష్మణ్,భూపతి బాలరాజు, సంపత్, నాగారం రేణుక,ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్దే లక్ష్యంగా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

**- టిపిసిసి నాయకులు బట్టు జగన్ యాదవ్**



నాంపల్లి,రేవల్లి,మార్చి28,(నిజం చెపుతాం):రేవల్లీ గ్రామపంచాయతీలో నూతనంగా సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా జగన్ యాదవ్ మాట్లాడుతూ గత పాలకుల నిర్లక్ష్యంగా కారణంగా వెనుకబడిన మునుగోడు నియోజకవర్గం గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా ప్రతి గ్రామంలో సీసీ రోడ్డుల నిర్మాణం,నిటి కొరత లేకుండా బోర్లు వేయిస్తూ పెదలకు సుశీలమ్మ ఫౌండేషన్ ద్వారా ఉచితంగా కంటి పరీక్షలు వంటి సామాజిక కార్యక్రమాలు చేస్తూ అణునిత్య నియోజక వర్గ అభివృద్ధికి తోడ్పడుతున్న మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి మంత్రివర్గంలో స్థానం కల్పించాలని కోరారు మాజీ సర్పంచ్ కొనైడ్డి వెంకటయ్య జరుగుతున్న సిసి రోడ్డు పనులను పర్యవేక్షించారు.మాజీ సర్పంచ్ తుమ్మలపల్లి చంద్ర రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో అంతర్గత రోడ్ల నిర్మాణానికి కాంగ్రెస్ ప్రభుత్వం సీసీ రోడ్డును మంజూరు చేసిందని తెలిపారు.మునుగోడు శాసనసభ్యులు కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి గ్రామాల అభివృద్దే ధ్యేయంగా పని చేస్తున్నారని చెప్పారు.వారి సహకారంతో రేవల్లి గ్రామపంచాయతీ అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బట్టు శ్రీను యాదవ్,సైదులు,ఏటెల్లి గిరి, కషిపాక మధు కొనైడ్ లింగయ్య,కృష్ణయ్య,ముత్తయ్య,తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు ఇండ్లు ఇళ్ల స్థలాలు రేషన్ కార్డులు ఇవ్వాలనీ చెరుపల్లి డిమాండ్

ఆలేరు మార్చి 28 (నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో పేదలకు ఇండ్లు,ఇండ్ల స్థలాలు రేషన్ కార్డులు వివిధ రకాల పెన్షన్లు ఇవ్వాలని సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించడం జరిగింది.ఈ పాదయాత్ర ను ద్వారకా నగర్ లో కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు ప్రారంభించి మాట్లాడుతూ పట్టణంలో ఉన్న వందలాది మంది పేదలకు ఇండ్లు ఇండ్ల స్థలాలు రేషన్ కార్డులు ప్రభుత్వాలు ఇవ్వకపోవడం వలన అనేక ఇబ్బందులు పడుతున్నారని,వెంటనే అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు అందే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అలాగే పట్టణంలో స్థిర నివాసం ఉంటున్న స్థలం లేని పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలని,స్థలం ఉన్న పేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు.మండే ఎండలను సైతం లెక్కచేయకుండా ప్రజల సమస్యలు పరిష్కరించాలని పాదయాత్ర నిర్వహిస్తున్న పాదయాత్ర బృంద సభ్యులకు ఆయన అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమానికి హాజరైన సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ మాట్లాడుతూ ఆలేరు పట్టణం పేరుకు నియోజకవర్గ కేంద్రం అయినప్పటికీ నియోజకవర్గ స్థాయిలో ఇది అభివృద్ధి చెందలేదని దీనికి పాలకవర్గాల నిర్లక్ష్యమే కారణమని అన్నారు.గత ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చినట్లుగా ఆలేరు రెవెన్యూ డివిజన్ గా ప్రకటించాలని అదేవిధంగా ఆలేరు ప్రభుత్వ ఆసుపత్రిని 100 పడుకుల ప్రభుత్వ ఆసుపత్రిగా అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు.ఆలేరు వాగులో చెక్ డ్యాం ల నిర్మాణం చేపట్టి ఈ ప్రాంత తాగు నీటి అవసరాలు తీర్చాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం,పట్టణ కార్యదర్శి జిల్లా కమిటీ సభ్యులు ఎంఏ.ఇక్బాల్ మండల,కార్యదర్శి దుపటి వెంకటేష్,పాదయాత్ర బృందం సభ్యులు ఎంఏ.ఇక్బాల్,సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి మొరిగాడి రమేష్,వడ్డేమాన్ బాలరాజ్,బొప్పిడి యాదగిరి,కాసుల నరేష్,మొరిగాడి మహేష్,మొరిగాడి అజయ్,చెక్క పరశురాములు,వడ్డేమాన్ విప్లవ కుమార్,యాసారపు ప్రసాద్,మొరిగాడి స్వరూప,అయిలీ చంద్రకళ, మొరిగాడి మంజుల,అంజమ్మ,మొరిగాడి అనిత,దీనికి సంబంధించిన రూట్ మేనేజర్ గా సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు మొరిగాడి చంద్రశేఖర్ ఉన్నారు.



# అణిచివేత నుంచే తిరుగుబాటు మొదలవుతోంది...

**- పంజాబ్ లో రైతులపై అణిచివేత ఆప్ ప్రభుత్వ పతనానికి దారితీస్తోంది**

**- ఏ ఐ కే ఎం ఎస్ జిల్లా అధ్యక్షులు కల్లెపు అడివయ్య,ప్రధాన కార్యదర్శి బేజాడి కుమార్**

ఆలేరు మార్చి 28 (నిజం చెపుతాం)రాజ్యాంగం పరిధిలో,ప్రజాస్వామ్య బద్ధంగా రైతాంగ వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని,రైతులకు గత డిల్లీ రైతు ఉద్యమం సందర్భంగా మోడీ రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని పంజాబ్ లో రైతాంగం చేస్తున్న ఉద్యమంపై పంజాబ్ ఆప్ ప్రభుత్వం,కేంద్ర మోడీ ప్రభుత్వం కలిసి చేస్తున్న రైతాంగన్నీ అణిచివేత అప్రజాస్వామిక మని ఇది రైతాంగ తిరుగుబాటుకు దారితీస్తుందని అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) జిల్లా అధ్యక్షులు కల్లెపు అడివయ్య,ప్రధాన కార్యదర్శి బేజాడి కుమార్ లు అన్నారు.సంయుక్త కిసాన్ మోర్చ (ఎస్ కే ఎం) ఇచ్చిన పిలుపు లో భాగంగా ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం నాడు పట్టణంలోని రైల్వే గేట్ వద్ద కేంద్ర మోడి ప్రభుత్వం,పంజాబ్ ఆప్ ప్రభుత్వ దిష్టి బొమ్మ ను దగ్ధం చేశారు.ఈ సందర్భంగా అడివయ్య,కుమార్ లు మాట్లాడుతూ రైతు సంక్షేమాన్ని ఎరుగని మోడీ,ఆఫ్ ప్రభుత్వం బడా కార్పోరేట్ సంపన్న వర్గాలకు సేవచేస్తుందని,దేశ వ్యవసాయ రంగాన్ని కార్పోరేట్ సంస్థలకు అప్పగించి,రైతాంగాన్ని నిట్టనిలువునా ముంచడానికి కంకణం కట్టుకున్నదని అన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎం.ఎల్) న్యూ డెమోక్రసీ భువనగిరి డివిజన్ కార్యదర్శి ఇక్కిరి సహదేవ్,ఏఐకేఎంఎస్ జిల్లా గౌరవాధ్యక్షులు మామిడాల సోమయ్య జిల్లా ఉపాధ్యక్షులు చిరబోయిన రాజయ్య,పిన్నపురెడ్డి,రాఘవరెడ్డి ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు పద్మ సుదర్శన్,బర్మ బాబు బుడిగే లక్ష్మయ్య,చిరబోయిన కొమురయ్య,తలారి వెంకటేష్,తమ్ముడి అంజయ్య,కర్రే స్వామి,కొమ్మిడి గోపాల్ రెడ్డి,వంగాల మధుసూదన్ రెడ్డి,ముద్దేపాక చంద్రయ్య,గడ్డం మంకయ్య,పంజాల మురళి,బుగ్గ యాదగిరి,కుండే బీరయ్య,పూసల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



# రెడ్ రిబ్బన్ క్లబ్ విద్యార్థులకు సర్టిఫికెట్ల అందజేత

ఆలేరు మార్చి 28 (నిజం చెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా స్థాయి రెడ్ రిబ్బన్ క్లబ్ ప్రోగ్రామ్ ను ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ఎం.ఎస్.ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ పసుల మద్దిలేటి,కాకతీయ విశ్వ విద్యాలయం రిసోర్స్ పర్సన్ మధు లు హాజరై వారు మాట్లాడుతూ. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హెచ్ఐవి/ఎయిడ్స్ మహమ్మరి పట్ల ప్రతి విద్యార్థి కి అవగాహన కలిగి ఉండాలని,జీవితంలో సెల్ ఫోన్,సినిమా,క్రికెట్ బెట్టింగ్ ల వాళ్ళ యువత చెడిపోతుందని,ప్రతి పౌరుడు తల్లిదండ్రులకు,గురువులకు,తమ గ్రామానికి మంచి పేరు తేవాలని అన్నారు.అనంతరం ఉత్తమ ప్రతిభ కనబర్చిన ఎస్.ఆర్ కళాశాల విద్యార్థులు అయిన బడే ప్రీతీ,కందుల మహేష్ కుమార్,కలశాల ప్రిన్సిపాల్ కమటం రమేశ్ ను బహుమతి తో సత్కరించారు.ఈ కార్యక్రమం లో పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్ లను ప్రధానము చేశారు.రెడ్ రిబ్బన్ క్లబ్ భవాని,డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రాజారాం,ఎస్.ఆర్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ కమటం రమేశ్,ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ మల్లేష్,ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రోగ్రామ్ ఆఫీసర్ ముత్యాలు,ఎస్.ఆర్. కళాశాల ప్రోగ్రామ్ ఆఫీసర్ సింగం అనిల్ కుమార్,ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్స్ ఉన్నారు.



## ఎండిన పంటలకు ఎకరాకు 25 వేల రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలి

**-సిపిఐ**



వలిగొండ మార్చి 28 (నిజం చెపుతాం)మండలంలోని దుప్పల్లి గ్రామంలో శుక్రవారం సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పంట పొలాలను పరిశీలించడం జరిగినది. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి పోలేపాక యాదయ్య మాట్లాడుతూ మండలంలోని గ్రామాలలో రైతులు ఎంతో కష్టపడి పంట చేతికి రాకుండా పోయిందని రైతులు ఆవేదన చెందుతున్నారని అన్నారు. వెంటనే రైతులను గుర్తించి ఎండిన పంట పొలాలకు ఎకరాకు 25 వేలు నష్టపరిహారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు ఎల్లంకి మహేష్, శాఖ కార్యదర్శి కట్ల యాదగిరి, రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు అంబటి అంజయ్య ,నరిగె యాదయ్య, మారోజు నరసింహ చారి, కన్న మైన పృథ్వీరాజ్, ఎర్ర కిరణ్ , మెట్టు లక్ష్మీనారాయణ, బలగొని రాజు, ఎర్ర వినయ్, తదితరులు పాల్గొన్నారు.

## నేడు జరిగే చైతన్య యాత్రను జయప్రదం చేయాలి



వలిగొండ మార్చి 28 (నిజం చెపుతాం) నేడు గ్రేటర్ హైదరాబాద్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లాల తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించే తెలంగాణ ఉద్యమకారుల చైతన్య యాత్రను జయప్రదం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు జోగు అంజన్న పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన ఒక పత్రిక ప్రకటన విడుదల చేసి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షలు నెరవేర్చడానికి తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ నేతృత్వంలో నిర్వహించే చైతన్య యాత్రకు తెలంగాణ తొలి, మలిదశ ఉద్యమకారులు, తెలంగాణ ఉద్యమ కళాకారులు, తెలంగాణ ఉద్యమ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫెస్టోలో పొందుపరిచిన హామీలను అమలుపరిచే దిశగా కృషి చేయాలని ఆయన అన్నారు. ఈ చైతన్య యాత్ర లాలాపేట ఉద్యమకారుల రాష్ట్ర కార్యాలయం నుండి మొదలై ఈసీఐఎల్ అంబేద్కర్ విగ్రహం వరకు నిర్వహించబడుతుందని ఆయన తెలిపారు.

## నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న జాతీయ అవార్డు గ్రహీత సుధీర్ కుమార్

ఆలేరు మార్చి 28 (నిజం చెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలానికి చెందిన న్యాయవాది రవి కుమార్ శుక్ర వారం నాడు నూతన గృహప్రవేశం చేయడం జరిగింది.ఈ నూతన గృహప్రవేశానికి భారత్ విభూషణ్ జాతీయస్థాయి



అవార్డు గ్రహీత గంగదారి సుధీర్ కుమార్ హాజరై వారికి శుభాభినందనలు తెలియజేసి,న్యాయవాది రవి కుమార్ ను పట్టు శాలువాతో ఘనంగా సత్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ సాగర్,రామచందర్ తదితరులు పాల్గొన్నారు.

## గుడిమల్కాపురం గ్రామంలో నూతన త్రాగునీటి బోరు వేయించిన

### - మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి కృతజ్ఞతలు

సంస్థాన్ నారాయణపురం,గుడిమల్కాపురం,మార్చి28,(నిజం చెపుతాం):యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం గుడిమల్కాపురం గ్రామంలో తాగునీటి అవసరాల కోసం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నూతనంగా మంచి నీటి బోరు వేయించారు. గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కరించిన ఎమ్మెల్యేకు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి ముద్దంగుల నరసింహ్మ,కాంగ్రెస్ పార్టీ నాయకులు మన్నె నరసింహ్మ రెడ్డి,అంతటి ధనరాజ్





## చౌటుప్పల్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సర్వసభ్య సమావేశం

### - రైతు నూతన సమావేశ మందిర నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం

చౌటుప్పల్,మార్చి 28(నిజం చెపుతాం):యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ సర్వసభ్య సమావేశం శుక్రవారం సంఘ పిఐసి చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో సంఘ కార్యదర్శి సంఘం యొక్క జమా ఖర్చులు,అంచనా బడ్జెట్లో చదివి వినిపించగా, సర్వసభ్య సమావేశ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. సర్వసభ్య సమావేశ తీర్మానాలు1):64 లక్షలతో 750 మెట్రిక్ టన్నుల గోదాము నిర్మాణం. 2):16 లక్షలతో ప్రహరీ గోడ నిర్మాణం. 3):13 లక్షలతో ఎస్.లింగోటం గ్రామంలోని సంఘ భవనానికి మరమ్మత్తులు. 4):100 శాతం రైతులకు రుణమాఫీ చేయాలి. 5):ఫిలాయిపల్లి కాలువకు మరమ్మత్తులు చేసి,చౌటుప్పల్ మండల పరిధి లోని గ్రామాల చెరువులను నింపి,రైతులకు సాగునీరు అందించాలి. 6):చౌటుప్పల్ మండల కేంద్రంలో హార్టికల్చర్ కార్యాలయం ఏర్పాటు చేయాలి. 7):వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు సంఘం ద్వారా టార్పాలిన్లు అందజేయాలి. 8):రైతు సమావేశ మందిరం నూతనంగా నిర్మాణం చేయుటకు సర్వసభ్య సమావేశ సభ్యులు పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశంలో మండల వ్యవసాయ అధికారి యం.నాగరాజు, సంఘ పిఐసి మెంబర్ చెన్నగోని అంజయ్య గౌడ్,బోరెం నర్సిరెడ్డి, దూర్క కృష్ణ,పబ్బతి వెంకటయ్య,దొడ్డి శ్రీశైలం,బొడ్డు పద్మ,దుబ్బాక శ్రీధర్ రెడ్డి,దౌడీ బాలరాజు, బాతరాజు సాయిలు,మాజీ జెడ్పిటిసి జెడ్పిటి బుచ్చిరెడ్డి,మాజీ పిఎసిఎస్ చైర్మన్ తీరిక సంజీవ రెడ్డి,మాజీ ఎంపీటీసీ బూర్గు కృష్ణారెడ్డి, మాజీ డైరెక్టర్లు ఎస్.రాంరెడ్డి,కే. యాకయ్య, సిహెచ్.లక్ష్మారెడ్డి, డి.శ్రీనివాస్ రెడ్డి, గిర్కటి నిరంజన్ గౌడ్,జేజే రెడ్డి, జి.అయోధ్య,ఎన్ కిష్టయ్య,ఎం శ్రీనివాస్,బి.వెంకట్ రెడ్డి మరియు రైతులు పాల్గొన్నారు.





## పట్టణంలో పేరుకు పోయిన సమస్యలను వెంటనే పరిష్కరించాలి చెక్క వెంకటేష్

ఆలేరు మార్చి 28 (నిజం చెవ్పుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీలో పేరుకు పోయిన సమస్యల పై పట్టణంలోని ఎవరెస్టు స్కూల్ వాడలో సమస్యల పైన సిపిఐ పార్టీ తెలుసుకొని బాధితుల తో మాట్లాడడం జరిగింది. సిసి రోడ్డు,డేనేజీ,కరెంటు ఎలాంటి వసతులు తమకు లేవని ప్రజలు నడవడానికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఇట్టి సమస్యలను తక్షణమే మున్సిపల్ కమిషనర్ వారి సిబ్బంది పరిశీలన చేసి వెంటనే పరిష్కరించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ సంబధిత అధికారులను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పోతు ప్రవీణ్,ధారావోదయ సప్న,నాగలక్ష్మి,పల్లవి,వసంత తదితరులు పాల్గొన్నారు.



## ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం %మీాచీ% క్యాంపస్

### - (అచ్చంపేట జంక్షన్, ఏ డి బి రోడ్, కాకినాడ) కొత్త ప్రవేశాలకు ప్రచార పోస్టర్ విడుదల....

కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నిజం బ్యూరో( రామరాజు ) మార్చి 28 :-కాకినాడ: ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఎం ఎస్ ఎన్ క్యాంపస్, కాకినాడలో 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించిన కొత్త ప్రవేశాల కోసం క్యాంపస్ విద్యార్థులచే ప్రచార పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమం క్యాంపస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎస్. ప్రశాంతి శ్రీ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, ఎం ఎస్ ఎన్ క్యాంపస్ విద్యార్థులకు ఉత్తమ విద్యను అందించేందుకు అన్ని సౌకర్యాలను కలిగివుంది అని తెలిపారు . ఎం ఏ ఇంగ్లీష్, ఎం ఏ పొలిటికల్ సైన్స్, ఎం ఏ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, ఎం ఏ ఎకానామిక్స్, ఎం ఎస్ సి మ్యాథమెటిక్స్, ఎం కామ్ , వంటి పీజీ కోర్సుల్లో 33 సీట్లు మరియు ఎంబీఏ ఎంసీఏ కోర్సులలో 66 సీట్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఏపీ ఐసెట్ మరియు ఏపీ పీజీసెట్ కోసం క్యాంపస్ కోడ్ లి ఏ కె ఎన్ కె లి అని వివరించారు. క్యాంపస్‌లో పురుషులు, మహిళల కోసం అత్యాధునిక సౌకర్యాలు కలిగిన వేర్వేరు హాస్టల్ సదుపాయాలు , ప్రభుత్వం అందించే రీఎంబర్స్మెంట్ (ఎస్సీ, ఎస్టీ ,బీసీ ఆర్థికం గా వెనకబడిన మరియు మైనారిటీ విద్యార్థులకు వర్తిస్తుంది),గ్రంథాలయం, ఆధునిక తరగతి గదులు, స్వచ్ఛమైన తాగునీరు, ఆరోగ్యకరమైన భోజన వసతి, ప్రశాంతమైన వాతావరణం ఈ విద్యాసంస్థ ప్రత్యేకతలు. విద్యార్థుల ప్రతిభను వెలికితీసేందుకు ఎం ఎస్ ఎన్ క్యాంపస్ ఎప్పుడు ముందు ఉంటుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాధిపతులు, బోధన మరియు బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. ఎం ఎస్ ఎన్ క్యాంపస్‌కు అడ్మిషన్ తీసుకోవాలనుకునే విద్యార్థులు ఈ




అవకాశం ను ఉపయోగించుకోవాల్సిందిగా కోరారు. మరిన్ని వివరాలకు అడ్మిషన్స్ సెల్ కరీం -9701827564, ప్రిన్సిపాల్ ఆఫీస్ 9121002926 మరియు అచ్చంపేట జంక్షన్ లో గల క్యాంపస్ ను సంప్రదించవలసిందిగా సూచించారు.

## పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ లను రికవరీ చేసి అందజేసిన ఎస్సై రజనీకర్

ఆలేరు మార్చి 28 (నిజం చెవ్పుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని బాలికల గురుకుల పాఠశాలలో ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రం ముందు పార్కు చేసిన స్కూటీ డిక్కి నుండి మార్చి18వ తేదీన 5 మొబైల్ ఫోన్లు దొంగలించగా ఆలేరు పోలీసు స్టేషన్ లో కంప్లైంట్ చెయ్యగా పోలీసులు 5 మొబైల్ ఫోన్ లను రికవరీ చేసి శుక్రవారం నాడు బాధితులకు ఎస్సై రాజనీకర్ వారికి అందజేశారు. ఈ సందర్భంగా ఆ యువకులు ఎస్సై మరియు పోలీసు కానిస్టేబుళ్లకు కృతజ్ఞతలు తెలియజేశారు.



## ఎస్సీ వర్గీకరణ కు సహకరించిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ను సత్కరించిన దళిత నేతలు...

కాకినాడ జిల్లా జగ్గంపేట నిజం బ్యూరో ( రామరాజు)మార్చి 28:-:ఎస్సీ వర్గీకరణకు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు కేంద్ర ప్రభుత్వం అందించిన సహకారంతో ఇచ్చిన మాట ప్రకారం వర్గీకరణ కట్టుబడి అసెంబ్లీలో తీర్మానం చేసినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ జగ్గంపేట మండలం ఇర్రిపాకలో జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూను ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా కాకినాడ జిల్లా టిడిపి ఎస్సీ సెల్ కార్యనిర్వహర్ కార్యదర్శి ధారా ఏసురత్నం మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటం ఫలితముగా వర్గీకరణ జరిగింది దీనికి ఆధ్యుడు గౌరవనీయులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అని అన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ జగ్గంపేట శాసనసభ్యులు శ్రీ జ్యోతుల నెహ్రూ సత్కరించుకున్నామని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పూర్తి సహాయ సహకారాలు అందించినందుకు జగ్గంపేట నియోజకవర్గం ఎంఆర్పిఎస్ నాయకులు తరపున ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి మాదిగ కాకాడ నూకరాజు మాదిగ, దూలపల్లి వెంకటరమణ మాదిగ, చీకట్ల నాగరాజు మాదిగ, ఆరుగొల్లు పండు మాదిగ, ధారా సుందరావు మాదిగ, మిట్టపల్లి సుధీర్ మాదిగ, ఆకుమర్తి సాల్మన్ రాజ్ మాదిగ, ప్రసాద్ మాదిగ, యర్రంపాలెం సర్పంచ్ బాదంపూడి ప్రకాష్ మాదిగ,



గోకవరం మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు మోర్త చిట్టిబాబు, వెదురుపాక మాజీ సర్పంచ్ బొట్ట రామకృష్ణ, చీకట్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

## కాకినాడ ఎన్నికలపై మంత్రి ప్రకటన చేయాలి....

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు)మార్చి 28: జిల్లా కేంద్రం కాకినాడలో విలీన గ్రామాల కాకినాడ నగర ఎన్నికల పెండింగ్పై ప్రభుత్వం వహిస్తున్న చర్యలను మున్సిపల్ మంత్రి పి నారాయణ మీడియా ముఖంగా ప్రకటించాలని సామాజిక వేత్త దూసర్ల పూడి రమణ రాజు డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ వద్ద డిమాండ్ ప్రకటించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. గత నవంబర్లో మంత్రి నారాయణ పేర్కొన్న విధంగా సిఎం ఆదేశాల మేరకు రెండు నెలల్లో రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్లో వున్న విలీన గ్రామాల కోర్టు వ్యాజ్యాలు పరిష్కరించే ఫైల్ ధర్మాసనం ముందుంచుతున్నామని తెలిపిన కార్యాచరణ బహిర్గతం చేయాలన్నారు. నగరానికి మూడేళ్లుగా ఆర్థిక సంఘం నిధులు రావడం లేదన్నారు. పంచాయతీ చట్టం నుండి వేరు చేసిన తూరంగి, ఇంద్రపాలెం, వలసపాకల, వాకలపూడి, చీడిగ, రమణయ్య పేట, స్వామి నగరం, టీచర్స్ కాలనీ ప్రాంతాలకు 14ఏళ్లుగా అభివృద్ధికి దూరమైన దుస్థితి ఏర్పడిందన్నారు. కేంద్ర ప్రభుత్వ అనుమతులతో స్మార్ట్ సిటీ ప్రాజెక్ట్ గడువు పొడిగించి విలీన గ్రామాలతో కార్పోరేషన్ ఎన్నికలు పూర్తి చేయించి ప్రాజెక్ట్ మొదటి దశలో అవకాశం ఇచ్చిన 10వేల కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు అవకాశం కల్పించాలని రమణ రాజు డిమాండ్ చేశారు.




## గత ప్రభుత్వం తప్పుల తడకగా మార్చిన భూరక్ష - భూసర్వే సమస్యలు పరిష్కరించండి : మాజీమంత్రి ప్రత్తిపాటి

చిలకలూరిపేట నియోజకవర్గ ప్రతినిధి రావిపాటి రాజా (నిజం న్యూస్) మార్చి:28 స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో భూ సమస్యలపై సమీక్ష నిర్వహించిన మాజీమంత్రి ప్రత్తిపాటి ప్రజల నుంచి వచ్చిన భూ వివాదాలు, రీసర్వే సమస్యలు పరిష్కరించాలని రెవెన్యూ సిబ్బందిని ఆదేశించిన ఎమ్మెల్యే చిలకలూరిపేట తహసీల్దార్ కార్యాలయంలో మంచినీరు, మజ్జిగ చలివేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే భూరక్ష - భూసర్వే పేరుతో గత ప్రభుత్వం నిర్వహించిన భూముల సర్వే ప్రక్రియ తలాతోక లేకుండా సాగిందని,సర్వేనంబర్లు.. రైతుల వివరాలు.. భూమివిస్తీర్ణానికి సంబంధించిన వివరాల్లో కచ్చితత్వం లేకుండా పోయిందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సిబ్బంది ఏర్పాటు చేసిన మంచినీటి, మజ్జిగ చలివేంద్రాన్ని ప్రారంభించిన అనంతరం భూ సమస్యలపై రెవెన్యూ సిబ్బందితో మాజీమంత్రి సమీక్ష నిర్వహించారు. వైసీపీప్రభుత్వం రైతుల అభిప్రాయాలు పరిగణనలోకి తీసుకోకుండా, భూముల సర్వే నిర్వహించిందని, రాష్ట్రవ్యాప్తంగా వస్తున్న భూముల ఫిర్యాదుల్లో ఎక్కువ భాగం సర్వేకు సంబంధించినవే ఉన్నాయన్నారు. గత ప్రభుత్వం చేసిన తప్పులు, పొరపాట్లు సరిదిద్దుతూనే సంక్షేమం, అభివృద్ధికి కూటమిప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని ప్రత్తిపాటి తెలిపారు. శాశ్వత భూహక్కు-భూరక్ష పేరుతో గత ప్రభుత్వం భూసర్వేను





లోపభూయిష్టంగా నిర్వహించిందన్న ఎమ్మెల్యే, దానివల్ల హక్కు పత్రాల్లో తప్పులు, విస్తీర్ణం తగ్గడం, పేర్లు మారడం వంటి అనేక సమస్యలు తలెత్తాయన్నారు. ఇప్పటికీ సర్వే పూర్తయిన గ్రామాల్లో భూముల సమాచారం సరిగా లేదని, కొన్నిచోట్ల ఆన్ లైన్లో వివరాలు కూడా కనిపించడం లేదన్నారు. ఇవన్నీ దృష్టిలో ఉంచుకొని భూ యజమానులకు న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వ యంత్రాంగంపై ఉందని ప్రత్తిపాటి స్పష్టం చేశారు. రెవెన్యూ సిబ్బంది తక్షణమే భూ ఫిర్యాదుల పరిష్కారంపై దృష్టి పెట్టాలన్నారు. సమస్యలతో ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రజలకు న్యాయం చేయడాన్ని మించిన పురస్కారాలు, గౌరవాలు మరేవి ఉండవనే విషయాన్ని అధికార యంత్రాంగం గుర్తించాలని పుల్లారావు సూచించారు. మంచినీటి, మజ్జిగ చలివేంద్రం ప్రారంభం..తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది కార్యాలయ ఆవరణలో తమ సొంత నిధులతో ఏర్పాటుచేసిన మంచినీటి, మజ్జిగ చలివేంద్రాన్ని ప్రత్తిపాటి ప్రారంభించారు. ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఎమ్మార్వో కార్యాలయ సిబ్బంది ముందుకు రావడం నిజంగా మంచి విషయమని పుల్లారావు కొనియాడారు. సేవాగుణాన్ని చాటుకున్న కార్యాలయ సిబ్బందిని మాజీమంత్రి పేరుపేరునా అభినందించారు. సమీక్షా సమావేశంలో తహసీల్దార్ హుస్సేన్, ఆర్.ఐ రమీజా, సర్వేయర్ ప్రసాద్ ఇతర సిబ్బంది, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, జనసేన ఇంచార్జి తోట రాజా రమేష్, టీడీపీ నాయకులు షేక్ టీడీపీ కరీముల్లా, నెల్లూరి సదాశివరావు, జవ్వాజి మధన్ మోహన్, బండారుపల్లి సత్యనారాయణ, కామినేని సాయి బాబు, పఠాన్ సమాధ్ ఖాన్, మద్దుమాల రవి, కందుల రమణ కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# కుటుంబ వ్యవస్థను కాపాడుకోవాలి...

మచిలీపట్నం,మార్చి 28,నిజం న్యూస్, కృష్ణా జిల్లా బ్యూరో కుటుంబ వ్యవస్థను కాపాడుకున్నప్పుడే సమాజంలో నైతిక విలువలు పెరుగుతాయని బెరెకా మినిస్ట్రీస్ అధినేత కిరణ్ పాల్ పేర్కొన్నారు.స్థానిక జలాల్ పేటలోని కరుణామయ మినిస్ట్రీస్ పదవ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.దీనికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కిరణ్ పాల్ మాట్లాడుతూ సమాజంలో మానవ విలువలు తగ్గిపోతున్నాయని ఆందోళ వ్యక్తం చేశారు.ప్రేమ ,అనురాగాలు స్థానాలలో ద్వేషం,అసూయ వంటివి చోటు చేసుకుంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.అందుకు కారణం కుటుంబ వ్యవస్థ దెబ్బ తినటమే నని స్పష్టం చేశారు.గతంలో ఉ%శీ%బడి కుటుంబాలు విస్తృతంగా సమాజంలో కనిపించేవని,కానీ నేడు ఉంబడి కుటుంబాలు కనపడుతున్నాయా అని ప్రశ్నించారు.దానికారణంగానే వివాహ




బందాలు కూడా విచ్చిన్న మవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.చిన్న చిన్న విషయాలకే భార్యా, భర్తలు విడాకులు తీసుకోవటం జరుగుతోందని అసంతృప్తి వ్యక్తం చేశారు.వివాహ పవిత్రతను కాపాడుకోవటం ఎంతో అవసరమని కోరారు.మచిలీపట్నం బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు లంకిశెట్టు బాలాజీ మాట్లాడుతూ భారత దేశంలో వివాహానికి ఒక విశిష్ట స్థానం ఉందని,ప్రపంచంలో ఏ ఇతర దేశాల్లో లేని విధంగా ఇక్కడ బలంగా ఉందని అన్నారు.ఐతే క్రమేణా మనదేశంలో కూడా పాశ్చాత్య సంస్కృతి పెరిగిపోతోందని ఆవేదన వ్యక్తం చేశారు.అందుకు కారణం మానవుల్లో నైతిక విలువలు తగ్గిపోవటమేనని చెప్పారు.అనంతరం కరుణామయ మినిస్ట్రీస్ వార్షికోత్సవం సందర్భంగా కేక్ కట్ చేశారు.అలాగే పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఫాదర్ డేనియల్,ఫాదర్ విజయ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల పిల్లలకు పౌష్టికాహారం మరియు పేదవారికి నిత్యవసర సరుకులు పంపిణీ




తూర్పుగోదావరి జిల్లా అనపర్తి మార్చి28 నిజం చెప్తా న్యూస్ అనపర్తి మండలంలోచిన్నం వీరరామా రెడ్డి సత్యవేణి గార్ల దంపతుల కుమార్తె సహస్ర మొదటి పుట్టినరోజు సందర్బంగారైజింగ్ హ్యాండ్స ఫర్ హెూప్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో అనపర్తి భవిత సెంటర్లో ఉన్న దివ్యాంగుల పిల్లలకు ప్రోటీన్ పౌడర్ లు, పాలు పెరుగు ప్యాకెట్ల, రొట్లే, రస్కులు, బిస్కెట్స్, టాటా గ్లూకోస్, సబ్బులు, పలకలు కనికులు పంపిణి చేయడం జరిగింది మరియు మట్టి బొమ్మలు అమ్ముకునే నిరుపేద కుటుంబానికి 20 కేజీలా గోదుగా పిండి, నిత్యావసర సరుకులు పంపిణి చేయడం జరిగింది.

## అభివృద్ధి, సంక్షేమానికి కేరాఫ్ అడ్రస్ కూటమి ప్రభుత్వం....ఆంద్రేయ

బాపట్ల (నిజం చెపుతాం)ప్రముఖ పర్యాటక కేంద్రం సూర్యలంక తీరం అభివృద్ధికి కృషిచేసిన కూటమి ప్రభుత్వానికి, ఎమ్మెల్యే వేగశన నరేంద్ర వర్మ కి హృదయపూర్వక ధన్యవాదాలు... బాపట్ల నియోజకవర్గం లోని సూర్యలంక తీరం అభివృద్ధికి గత అసెంబ్లీ సమావేశాలలో, పర్యాటక తీరం గా ఉన్న సూర్యలంక ప్రాంత అభివృద్ధి కొరకు మాట్లాడి న ,బాపట్ల ఎమ్మెల్యే వేగిశన నరేంద్ర వర్మ రాజు పలుమార్లు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ లను కలిసి ,కేంద్ర ప్రభుత్వం ద్వారా సంబంధిత మంత్రులు అధికారులతో కలిసి, నిధులు తేవటంలో సఫలీకృతులయ్యారని, బాపట్ల నియోజకవర్గం అభివృద్ధి కొరకు అహర్నిశలు కష్టపడుతూ, ప్రతి పని ఒక క్రమ పద్ధతిలో చేస్తున్న నాయకుడు ఎమ్మెల్యే వేగశన నరేంద్ర వర్మ రాజు అని , జిల్లా కేంద్రంలో ఏ మేరకు ఏ అవసరాలు ఎలా చేయాలో ప్రతి పని చేస్తున్నారని త్వరలోనే అన్ని అమలు అవుతాయని, గత ఐదు సంవత్సరాలుగా ఏమీ సాధించలేని కొందరు నాయకులు, ఈరోజు మాట్లాడుతుంటే ప్రజలు హాస్యాస్పదంగా నవ్వుకుంటున్నారని , వారి పాలనా కాలంలో ఎందుకు చేయలేకపోయారో వారే అంత పరిశీలన చేసుకోవాలని, ఎవరు పాలనలో ఏ విధంగా దోచుకున్నారో ప్రజలకు తెలుసని, అందుకే ప్రజలు ఓట్ల రూపంలో బుద్ధి చెప్పిన ,ఇంకా కొంతమంది మారడం లేదని, అభివృద్ధి అంటే ఏమిటో మా కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ , జిల్లా మంత్రులు, బాపట్ల ఎమ్మెల్యే వేగశన నరేంద్ర వర్మ సహకారంతో ప్రతి ఒక్క పని ఎలా జరుగుతుందో మాటల్లో కాకుండా, చేతల్లో చూపిస్తామని, కొత్త పరిశ్రమ తెప్పించడం ద్వారా ఎంతో మందికి ఉపాధి మార్గాలు ఆ దిశగా కూడా మా ప్రభుత్వం కృషి చేస్తుందని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఆంధ్రేయ ఒక ప్రకటనలో తెలిపారు

## బాపట్ల ఎమ్మెల్యే నాయకత్వంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ గా కావూరి శ్రీనివాస్ రెడ్డి



బాపట్ల ( నిజం చెపుతాం)పార్టీ పట్ల విధేయత, అంకితభావం, అనుభవం కలవారికి ప్రాధాన్యత ఇచ్చిన బాపట్ల ఎమ్మెల్యే వేగశన నరేంద్ర వర్మ రాజు, గతంలో బాపట్ల టిడిపి మండల అధ్యక్షుడిగా పనిచేసిన కావూరి శ్రీనివాస్ రెడ్డికి బాపట్ల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పదవి ఇప్పించటంలో కీలక పాత్ర పోషించిన బాపట్ల ఎమ్మెల్యే, ఈ సందర్భంగా బాపట్ల వ్యవసాయ మార్కెటింగ్ యార్డ్ చైర్మన్ గా నియమితులైన కావూరి శ్రీనివాసరెడ్డి కి పలువురు తమ అభినందనలు తెలియజేశారు

## సూర్య సోలార్ ఎనర్జీ సొల్యూషన్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ..

బాపట్ల (నిజం చెపుతాం)బాపట్ల జి బి సి రోడ్డు ఇన్కమ్ టాక్స్ ఆఫీస్ వద్ద రాజు నూతనంగా ఏర్పాటు చేసిన పీఎం సూర్య ఘర్ సోలార్ ఎనర్జీ సొల్యూషన్స్ ను శుక్రవారం ఎమ్మెల్యే నరేంద్ర వర్మ, తో కలసి బావుడా చైర్మన్ సలగల రాజశేఖర్ ప్రారంబించరు... ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూబీ భావితరాల కోసం విద్యుత్ ను ఆదా చేయాలనే మహా సంకల్పంతో అలాగే మనం ఎలక్ట్రిక్ వస్తువులను వాడుకున్న ఎలాంటి విద్యుత్ చార్జీలు లేకుండా మన అకౌంట్ లోకి అదనంగా డబ్బులను వస్తాయని పి యం సూర్య ఘర్ సోలార్ యోజన పథకాన్ని దేశ ప్రధాని నరేంద్ర మోడీ ప్రారంభించారని ఆయన అన్నారు.. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యుత్ ఆదా చేయడానికి సోలార్ పథకాన్ని ప్రోత్సహిస్తున్నాయని అలాగే ఈ పథకం ద్వారా %ూజ/ూ% ప్రజలకు ప్రతినెల 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించేందుకు కేంద్రం ఇటీవల బడ్జెట్ లో పథకాన్ని ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే, రూఫ్ టాప్ సోలార్ వ్యవస్థ ఏర్పాటుకు సబ్సిడీ నుంచి రాయితీతో కూడిన బ్యాంకు రుణాలు పొందవచ్చని ఎమ్మెల్యే తెలిపారు. నియోజకవర్గంలో ఎస్సీ ఎస్టీ ప్రజలకు పదివేల కలెక్షన్లు ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. అలాగే ఓసి బిసి ప్రజలకు సబ్సిడీ ఉంటుందని బ్యాంకు లోన్లు కూడా అందిస్తుందని ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. సోలార్ కేటగిరీలో ఒక యూనిట్ రెండు యూనిట్లు మూడు యూనిట్లు, ఇలా కేటగిరీని బట్టి ఉన్నాయని, 1%ఖౡ% కి 70000 చొప్పున ఉంటుందని అందులో 30 వేల రూపాయలు సబ్సిడీ ఉంటుందని, అలాగే 2%ఖౡ% తీసుకున్న వారికి 60000 సబ్సిడీ, 3%ఖౡ% తీసుకున్న వారికి 78000 వేల రూపాయలు సబ్సిడీ ఉంటుందని అలాగే 3%ఖౡ% తీసుకున్న వారికి ప్రతి నెల 2000 రూపాయల వరకు మిగులు యూనిట్లుకు వారి బ్యాంకు అకౌంట్లో జమవుతాయని ఎమ్మెల్యే అన్నారు.. ప్రజలందరూ సూర్య ఘర్ సోలార్ కలెక్షన్లను బిగించుకోవాలని ఎమ్మెల్యే సూచించారు.. ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా కలెక్టర్ జే. వెంకట మురళి



గారు, బుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు,ఎస్ ఈ, జి ఆంజనేయులు, డి.ఈ జి భాస్కరరావు, ఏడి శ్రీనివాసరావు, పట్టణ ఏఈ సాయి శ్రీనివాస్, రూరల్ ఏఈ కె శ్రీనివాసరావు, లైన్మెన్లు టిడిపి సీనియర్ నాయకులు ఆంధ్రేయ తదితరులు పాల్గొన్నారు

## ఈ ఏడాది తొలి సూర్యగ్రహణం నేడే



నిజం చెపుతాం పత్రిక స్పెషల్ బ్యూరో (కాకినాడ జిల్లా):ఈ ఏడాది తొలి సూర్యగ్రహణం నేడు ఏర్పడనుంది. అయితే భారత కాలమానం ప్రకారం ఇది రాత్రివేళ సంభవిస్తుండటంతో మనదేశంలో కనిపించదని ఖగోళ సైంటిస్టులు చెబుతున్నారు. ఆసియా, ఆఫ్రికా, యూరప్, అట్లాంటిక్, ఉత్తర, దక్షిణ అమెరికాలోని పలు దేశాల్లో సూర్యగ్రహణం కనువిందు చేయనుంది. అక్కడి కాలమానం ప్రకారం మ. 2.20 గంటలకు ప్రారంభమై సా. 4.17 గంటలకు సంపూర్ణ దశకు చేరుకుంటుంది. సా. 6.13 గంటలకు సూర్యగ్రహణం పూర్తవుతుంది.

## ఏపీయూడబ్ల్యూజే ఎగ్జిక్యూటివ్ మెంబర్ "అడపా- అశోక్ కుమార్ ఆధ్వర్యంలో ప్రశాంతి వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం

చిలకలూరిపేట నియోజకవర్గ ప్రతినిధి రావిపాటి రాజా (నిజం న్యూస్) మార్చి: 28చిలకలూరిపేట: స్థానిక నరసరావుపేట రోడ్డులో ఉన్న ప్రశాంతి వృద్ధాశ్రమంలో గురువారం రాత్రి ప్రెస్ క్లబ్ చిలకలూరిపేట ఆధ్వర్యంలో పాత్రికేయ కుటుంబ సభ్యుడి మాతృమూర్తి కె మాలతి జ్ఞాపకార్థం వారి బంధువులు వృద్ధాశ్రమంలోని వృద్ధులకు అన్నదాన కార్యక్రమం.ఈ కార్యక్రమం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు, ఏపీడబ్ల్యూజే పల్నాడు జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్, అడపా అశోక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అడపా అశోక్ కుమార్ మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి వారిది లాగ పని చేసే జర్నలిజం బాధ్యతలను బాధ్యతగా నిర్వహిస్తూనే సేవా కార్యక్రమాలు చేయాలని ఏపీడబ్ల్యూజే రాష్ట్ర శాఖ పిలుపుమేరకు సేవ చేయడమే లక్ష్యంగా తమ వంతు ఇ చిన్న సహాయంగా మానవత్వంతో ఆశ్రమంలో ఉన్నటువంటి వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం ఎంతోఅదృష్టంగాభావిస్తున్నామని,దేవుడు సహకరిస్తే ఇలాంటి సేవా కార్యక్రమాలు ముందు ముందుకు ఎన్నో కార్యక్రమాలు చేస్తామని,ఇలాంటి సేవ, సహాయక కార్యక్రమాలు చేయడానికి దయచేసి ప్రతి ఒక్కరూ కూడా ముందుకు వచ్చి నిరుపేదలకు సేవలు అందించాలని అడపా అశోక్ కుమార్ కోరారు.గతంలో కూడా ప్రెస్ క్లబ్ చిలకలూరిపేట ఆధ్వర్యంలో ఎన్నో సేవ కార్యక్రమాలు క్లబ్ సభ్యులు సహకారంతో చేయడం జరిగిందని తెలిపారు.భవిష్యత్తులో కూడా సేవ కార్యక్రమాలు విపత్తుల సమయంలో తనవంతు సహాయక చర్యల్లో పాల్గొనడం జరుగుతుందని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సెక్రటరీ షేక్ దరియా వలి, కొచ్చర్ల చందు, మేదూరి ఆంజనేయులు, నాదెండ్ల సుందర్ బాబు, కొర్నెపాటి రమేష్, పెనుముల మనోహర్, బైరా సతీష్, బాలాజీ సింగ్, రావిపాటి రాజా, నరసింహ శ్రీకాంత్, సాంబశివరావు, శివ కోటేశ్వరరావు, తదితరులు ఉన్నారు.



## విధి వెంటాడినా..పట్టుదలతో పదో తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థిని

**- కదల లేకున్నా.. స్ట్రేచర్‌పై వచ్చి పరీక్ష రాసిన విద్యార్థిని..**



నిజం చెపుతాం పత్రిక స్పెషల్ బ్యూరో (సత్యసాయి జిల్లా): విధి వెంటాడినా .. కదలలేని పరిస్థితిలో, మనోధైర్యాన్ని వదలకుండా స్ట్రేచర్ పై వచ్చి పదో తరగతి పరీక్షలు రాస్తోంది ఒక విద్యార్థిని. సత్యసాయి జిల్లాకు చెందిన తనూజ అనే విద్యార్థిని లేపాక్షి కస్తూర్బా విద్యాలయంలో పదో తరగతి చదువుతోంది. ఇటీవల విద్యార్థిని విద్యాలయంలో మెట్లపై జారి కిందపడింది. ఎడమ చేతికి, వెనక వైపు ఎముకలకు దెబ్బలు తగలగా.. వెంటనే కుటుంబసభ్యులు ఆమెను హిందూపురంలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ఆమెను పరీక్షించిన వైద్యులు ఒక నెల విశ్రాంతి తీసుకోవాలని చెప్పారు. ఆమెకు చదువుపై ఉన్న శ్రద్ధతో పరీక్షలు రాస్తానని విద్యార్థిని పట్టుబట్టడంతో అంబులెన్స్‌లోనే ఆమెను పరీక్ష కేంద్రానికి తీసుకెళ్ళి పరీక్షలు వ్రాయిస్తున్నారు.

## జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయంపై ఏసీబీ దాడి...

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు)మార్చి 28:కాకినాడలోని జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయంపై ఏసీబీ అధికారులు దాడి చేసి జిల్లా రిజిస్ట్రార్ కే ఆనందరావు, సీనియర్ అసిస్టెంట్ కే శ్రీనివాసరెడ్డి, డాక్యుమెంట్ రైటర్ వి జగదీష్లను అదుపులో తీసుకున్నారు. శుక్రవారం దీనికి సంబంధించిన వివరాలను ఏసీబీ డీఎస్పీ ఎం కిషోర్ బాబు విలేకరులకు వివరించారు.

ఈ సందర్భంగా డీఎస్పీ కిషోర్ బాబు మాట్లాడుతూ తునికి చెందిన రాయి రమేష్ బాబు తన భార్య పేరు మీద ఉన్న సమతా గ్యాస్ ఏజెన్సీ సంస్థ రిజిస్ట్రేషన్ను తన పేరుకు బదిలీ చేయాలని రిజిస్ట్రేషన్ అధికారులను సంప్రదించగా అందుకు వారు లక్ష రూపాయలు అవుతుందని డాక్యుమెంట్ రైటర్ ద్వారా ఇవ్వాలని సూచించారన్నారు. ఈ సమాచారం తమాకు రావడంతో అక్కడ మాటు వేయగా డాక్యుమెంట్ రైటర్ జగదీష్ వెయ్యి రూపాయలు తీసుకుండగా రెడ్ హ్యాండెడ్గా పట్టుకున్నామన్నారు. పూర్తి వివరాలు సేకరించగా వీరిలో జిల్లా రిజిస్టర్ కే ఆనందరావు సీనియర్ అసిస్టెంట్ కే శ్రీనివాస్ రెడ్డి పాత్ర ఉందని




తేలిందన్నారు. వీర వద్దనుండి కళంకితమైన నగదు లక్ష రూపాయలను స్వాధీనం చేసుకున్నామన్నారు. అలాగే ఆనందరావు, శ్రీనివాస్ రెడ్డిల నుండి లక్ష 15 వేల రూపాయలు కూడా స్వాధీన పరుచుకున్నట్లు చెప్పారు. ఈ కేసులో ఉన్న జిల్లా రిజిస్టర్ ఆనందరావు సీనియర్ అసిస్టెంట్ కే శ్రీనివాసరెడ్డి డాక్యుమెంట్ రైటర్ వి జగదీష్ లను అదుపులో తీసుకున్నట్లు డీఎస్పీ చెప్పారు. ఈ దాడుల్లో కిషోర్ కుమార్ పాటుగా సిఐలు ఎన్వి భాస్కర్, వై సతీష్ డి వాసు కృష్ణలు సిబ్బంది పాల్గొన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# కోటి రూపాయలు పైనే విలువైన గంజాయి దహనం

**- మహబూబాబాద్ జిల్లా పోలీసులు.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చ్ 28,( నిజం న్యూస్)మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా సీజ్ చేయబడిన ఒక కోటి ఇరవై ఎనిమిది లక్షల ఇరవై తొమ్మిది వేల నాలుగు వందల రూపాయలు (1,28,29,400/-) విలువైన 513 కేజీ 176 గ్రాముల గంజాయిని మహబూబాబాద్ జిల్లా పోలీసులు ధ్వంసం చేశారు.కాకతీయ మెడిక్లీన్ ఏజెన్సీ, ఊర్సుగుట్ట, హన్మకొండలో మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్, మాధక ద్రవ్యాల నిరోధక శాఖ ఆదేశాలమేరకు డ్రగ్ డిస్పోసల్ కమిటీ సభ్యుల సమక్షంలో గంజాయి దహనం జరిగింది. ఈ కార్యక్రమంలో డిఎస్పీ గంద్రతి మోహన్,టౌన్ డిఎస్పీ తిరుపతి రావు, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ సత్యనారాయణ,



గూడూరు సీఐ సూర్య ప్రకాష్, మరిపెడ సీఐ రాజకుమార్,

అధికారులు పాల్గొన్నారు.జిల్లా వ్యాప్తంగా పోలీసులు గత కొంతకాలంగా చేపట్టిన విస్తృత తనిఖీల్లో పట్టుపడి 9 కేసులలో స్వాధీనం చేసుకున్న గంజాయిని జిల్లా మద్ధకద్వావ్యాల నిరోధక చట్టం నిబంధనల ప్రకారం ధ్వంసం చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ,మహబూబాబాద్ జిల్లాలో మాదకద్రవ్యాల రవాణా, విక్రయాలను నిరోధించేందుకు కఠిన చర్యలు తీసుకుంటున్నామని,యువతను డ్రగ్స్ మాయలోకి దూరనీయకుండా అవగాహన కార్యక్రమాలు, కఠినమైన చర్యలు చేపడుతున్నామని తెలిపారు.ఎవరైనా మాదకద్రవ్యాల సరఫరా, వినియోగం గురించి సమాచారం అందిస్తే ఆ వ్యక్తుల వివరాలు గోప్యంగా ఉంచి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

# అగ్నివీర్ ఆర్మీ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి ఇండియన్ ఆర్మీకి ఎంపికైన యువకుడు

**- పంకెన గ్రామం నుండి ఆర్మీకి ఎంపికైన తొలి యువకుడు బొచ్చు రాకేష్.**
**- మారుమూల గ్రామం నుండి భారత సరిహద్దుల్లోకి.**
**- యువతకు ఆదర్శంగా నిలిచిన రాకేష్**

మహాదేవపూర్ - పలిమెల (భూపాలపల్లి) మార్చి 28 (నిజం చెపుతాం)జయశంకర్ భూపాలపల్లి జిల్లా, పలిమెల మండలం, పంకెన గ్రామానికి చెందిన బొచ్చు లక్ష్మయ్య-పుష్పలత ల కుమారుడు, బొచ్చు రాకేష్ ఇటీవలే ప్రకటించిన అగ్నివీర్ ఆర్మీ ఫలితాల్లో ఉత్తమ మార్కులు సాధించి మెరిట్ లిస్టులో ఆర్మీ జనరల్ డ్యూటీ క్యాటగిరిలో ఆర్మీకి ఎంపిక అయ్యాడు.రాకేష్ ప్రాథమిక విద్యను పంకెన, హైస్కూల్ విద్యను మంథనిలో, కాలేజీ విద్యను కరీంనగర్ లో చదివాడు. రాకేష్ ప్రస్తుతం హన్మకొండ లోని వాగ్దేవి కాలేజీలో డిగ్రీ చివరి సంవత్సరం చదువుతున్నాడు. ఎన్ సీసీ లో శిక్షణ పొందాడు.రాకేష్ మాట్లాడుతూ...తమ తల్లిదండ్రులు వ్యవసాయదారులని, నిరంతరం కష్టపడుతూ తనను చదివించారని, వారి కృషి వల్లే నేను ఈరోజు ఆర్మీకి ఎంపిక అయ్యానని రాకేష్ అన్నాడు. రాకేష్ తల్లిదండ్రులు మాట్లాడుతూ...తమకు ఇద్దరు



కొడుకులని, పెద్ద కొడుకు ఇంజనీరింగ్ చదివి సాఫ్ట్ వేర్ ఉద్యోగం చేస్తున్నాడని, చిన్న కొడుకు రాకేష్ ఆర్మీలో ఉద్యోగం సాధించడం చాలా ఆనందంగా ఉందని, అప్పు చేసి, ఎంతో కష్టపడి ఇద్దరిని చదివించామని, తమ కష్టానికి ప్రతిఫలం దక్కిందని రాకేష్ తల్లిదండ్రులు అన్నారు. ఆర్మీలో ఉద్యోగం సాధించిన రాకేష్ ను, గ్రామస్తులు, మిత్రులు అభినందించారు. నేటి యువత రాకేష్ ను ఆదర్శంగా తీసుకొని మరిన్ని ఉ ద్యోగాలను సంపాదించాలని గ్రామస్తులు అన్నారు.

# రేషన్ కార్డులను వెంటనే మంజూరు చేయాలి

**- భగత్ సింగ్ కాలనీ వాసులకు ఇంటి నెంబర్లు,మౌలిక వసతులను వెంటనే కల్పించాలి.**
**- సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా.**
**- ప్రజా సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం: సోతుకు.ప్రవీణ్ కుమార్ సిపిఐ పట్టణ కార్యదర్శి .**

జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) మార్చి 28: భూపాలపల్లి పట్టణ కేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలని పెద్ద ఎత్తున తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ పట్టణ కార్యదర్శి సోతుకు.ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డులు మంజూరు చేయడంలో పూర్తిగా విఫలం చెందిందని వెంటనే రేషన్ కార్డులను మంజూరు చేసి రాజీవ్ యువ వికాసం పథకాన్ని యాదవిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. సర్వే నెంబర్ 280లో పేదలు గుడిసెలు వేసుకొని భూపోరాటం చేస్తూ మూడు






సంవత్సరాలు అవుతున్నప్పటికీ కూడా ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదన్నారు. భగత్ సింగ్ కాలనీ వాసులకు ఇంటి నెంబర్లను మంజూరు చేయాలని, మిషన్ భగీరథ ద్వారా గుడిసె వాసులకు మంచినీటి వసతులు కల్పించాలని, రోడ్లు డ్రైనేజీ మౌలిక వసతులు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు రెండు సంవత్సరాలు అవుతున్నప్పటికీ వృద్ధాప్య వితంతువు ఒంటరి మహిళ పింఛన్లు ఇవ్వడంలో పూర్తిగా విఫలం చెందిందన్నారు. ఎన్నికల ముందు ఇచ్చినటువంటి ఆరు గ్యారెంటీ హామీల పథకాన్ని వెంటనే అమలు చేయాలని ప్రవీణ్ కోరారు. అనంతరం పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని భూపాలపల్లి తహసిల్దార్ కి వినతి పత్రాన్ని సమర్పించారు. సుమారు 300 మంది ధర్నాలో పాల్గొన్నరని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు నేరెళ్ల జోసెఫ్, గడ్డం సింహాద్రి, ఎండి యాకుబ్ పాషా, పీక రవి, గోనెల తిరుపతి, దొంతరబోయిన అజయ్,బౌతు కమలాకర్ కొమ్మెర రమేష్ చారి, మేడి శేఖర్, గోలి లావణ్య, గడ్డం స్వరూప, పెద్దమామల సంధ్య, చిట్యాల తిరుపతమ్మ, మట్టి నాగమణి, ఇటుకల శ్రీలత, వాసం రజిత, పాండవుల రాజేశ్వరి, పోతుగంటి స్వప్న, కట్టగోల భారతి, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# బంజారా బిడ్డ డాక్టర్ రాంచందర్ నాయక్‌కు మంత్రి పదవి ఇవ్వాలి

**- కాంగ్రెస్ ప్రభుత్వం రావడంలో బంజారాలది కీలక పాత్ర**
**జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ**
**- ఉపాధ్యక్షుడు, జరుపుల విజయ్ నాయక్.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చ్ 28,( నిజం న్యూస్)పదేళ్ల కేసీఆర్ ప్రభుత్వాన్ని కూల్చి కాంగ్రెస్ ప్రభుత్వని నీలబెట్టడంలో బంజారా సమాజం ఏకపక్షంగా ఓటు వేసి కాంగ్రెస్ ప్రభుత్వం రావడంలో కీలకపాత్ర పోషించింది. ఇందిరా గాంధీ నుండి ఇప్పటివరకు కాంగ్రెస్ పార్టీకి బంజారా బిడ్డలకు ఒక అవినామభావ సంబంధం ఏర్పడిందని ఇప్పటికి బంజారా తండాలలో ఇందిరా గాంధీ ని గుర్తు చేసుకోవడం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ త్యాగాలను గుర్తు చేసుకుంటారని, ఇందిరమ్మ అంటే మాకు రిజర్వేషన్ కల్పించిన తల్లిగా భావిస్తారని ఇటువంటి ఎంతో గొప్ప చరిత్ర కలిగిన బంజారా జాతి తమ అస్తిత్వాన్ని కోల్పోయే పరిస్థితికి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. మహబూబాబాద్ జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు జరుపుల విజయ్ నాయక్.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి సంవత్సరం నర గడిచిపోతున్న ఇప్పటి వరకు బంజారా జాతి నుండి ఒక్కరికి మంత్రి పదవి ఇవ్వకపోవడం అనేది ఎంతో బాధాకరమైన విషయం అని భావించారు. విద్యావంతుడు స్నేహశీలి మదుర స్వభావి నిరంతరం ప్రజల్లో ఉండే నాయకుడు డాక్టర్ రాంచందర్ నాయక్ , పది సంవత్సరాలు పార్టీ కోసం కష్టపడి గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసిన నాయకుడు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు నిరంతరం ప్రజల్లో ఉండి ప్రజల కష్టాలను దగ్గరుండి చూసిన నాయకుడు వారికి మంత్రి పదవి ఇస్తే ప్రజల కష్టాలను తీరుస్తాడు,నిత్యం యువతను ప్రోత్సహిస్తూ చదువుకున్న యువకులు రాజకీయాలకు రావాలని ఈ రాజకీయ వ్యవస్థను మార్చాలని ఉద్దేశంతో యువతకు ప్రాధాన్య ఇచ్చిన నాయకుడు.తెలంగాణలో 32 లక్షల మంది ఉన్న బంజారా జాతికి న్యాయం జరగాలంటే నిత్యం జాతీ ప్రయోజనాల కోసం కృషి చేసే నాయకుడు డాక్టర్ రామచంద్రనాయక్ కి మంత్రి పదవి ఇవ్వాలి. తమ వైద్య





వృత్తిలో స్వయంగా పేదల కష్టాలను చూసి చలించి వారి కష్టాలను తీర్చిదిద్దడానికి రాజకీయంగా అడుగుపెట్టి ప్రతిక్షణం వారికి అండగా ఉండి ఉమ్మడి వరంగల్ జిల్లాలో అత్యధిక మెజార్టీతో గెలిచిన నాయకుడు డాక్టర్ రామచంద్రనాయక్ , ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే కి మంత్రి పదవి ఇస్తే నేరుగా గిరిజనులకు ఇచ్చినట్టు అవుతుంది అని అన్నారు.

# ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫ, దుస్తుల పంపిణీ

**- లక్షల రూపాయల తోఫా. 200 మంది పేద ముస్లిం మహిళ ల చీరల పంపిణీ.**
**- మహమ్మద్ ఖాజా బాబు ఆధ్వర్యంలో.**

మహబూబాబాద్ టౌన్ రిపోర్టర్, మార్చి 28, (నిజం న్యూస్)మహబూబాబాద్ పట్టణ కేంద్రంలోని 21వ వార్డులో మహ్మద్ ఖజా బాబు ఆధ్వర్యంలో రంజాన్ సందర్భంగా లక్ష రూపాయల తోఫ, చీరలు రెండు వందల మంది పేద ముస్లిం మహిళలకు పంపిణీ చేశారు. రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రతి ముస్లిం ఇంట్లో పండగ ఘనంగా నిర్వహించుకోవాలని పంపిణీ చేశాము. ఈ తోఫ ప్రతి ఒక్క పేద మహిళలకు ఇవ్వడంతో అల్లా మాకు ఎంతో సంతోషాన్ని ఆనందాన్ని ఇచ్చాడని , తోఫ పొందిన ప్రతి పేద మహిళలు దీవెనలతో ప్రతి



సంవత్సరం ఇలా పంపిణీ చేయడం ద్వారా మాకు ఎంతో ఆనందాన్నిస్తుందని అలాగే ఖాజా బాబు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించి ప్రతి ఒక్కరిని తన వంతు సాయంగా పేదలకు సహాయం చేశానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహ్మద్ ఖలీల్ వాజిద్ యూసుఫ్ సాదిక్ రఫీ షఫీ ఈనా ఇమామ్ ఖలీం షబ్బీర్ జావీద్ మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వీరభద్ర స్వామి భద్రకాళి అమ్మవారిదేవస్థానం అమ్మవార్లకు ప్రత్యేక పూజా కార్యక్రమం





గూడూరు ప్రతినిధి మార్చి 28 నిజం చెబుతాం గూడూరు మండలం దామరవంచ గ్రామ లో లక్ష్మీ తండా లో తెలుగు నూతన సంవత్సరం శ్రీ క్రోది నామ సంవత్సరం ఉగాది పండుగ తేది : 30-03-2025 ( ఆదివారం) ఉదయం 07:30 గంటలకు శ్రీ వీరభద్ర స్వామి భద్రకాళి అమ్మవార్లకు ప్రత్యేక పూజా కార్యక్రమం, అభిషేకం, నూతన వస్త్రధారణ, బోగ్ బండారో కార్యక్రమాలు జరుగును. కావున భక్తులు అందరూ గమనించి సకాలంలో దేవస్థానమునందు వచ్చేయాలని కోరుతున్నాము ఆహ్వానించువారువాంకుడోత్ బంగారి ఆలయ పూజారి

# మంటల్లో కాలిన పైపులు 10,000 రూపాయలు నష్టపోయానని రైతు ఆవేదన



గూడూరు ప్రతినిధి మార్చి 28 నిజం చెబుతాం గూడూరు మండలం గాజులగట్టు గ్రామ శివారు పాటిమిడిగూడెం లో ఓ రైతు పంట చేనులో చెలరేగిన మంటలు సంగెపు రవి %బా/శీ% మల్లయ్య (34) తనకున్న రెండు ఎకరాలలో ఎకరం మొక్కజొన్న ఎకరం వరిచేను సాగు చేస్తున్నారుపంటకు నీరు అందించడం కోసం పైపు లైన్ వేసి పంట సాగు చేస్తున్నా రైతు ఎప్పటిలాగానే చేను దెగ్గరకు సంగెపు రవి అనే రైతు వెళ్లి చూడగా పైపు లైన్ పూర్తిగా కాలి పోవడంతో చూసి ఆవేదన చెందారుతన చేనులోని ఎండిన మొక్కజొన్న సొప్ప కు నిప్పు అంటుంచి ఉ ంటారనితన చుట్టుపక్కల రైతుల చేనులు బాగానే ఉన్నాయని తన చేను మాత్రమే కలిపోవడం ఎలా జరిగిందని అగ్రహం వ్యక్తం చేస్తున్నారఎవరైనా కావాలని చేసారా లేక ప్రమాదవషత్తు జరిగిందా అనే కోనం పై స్థానిక పోలీస్ స్టేషన్ లో పిటిషన్ దాఖలు చేస్తామన్నారు...

# రేవంత్ రెడ్డిని నమ్మి మోసపోకండి, లంబాడి ప్రజా ప్రతినిధుల్లారా!.

**- లంబాడీలకు మంత్రి పదవి ఇవ్వండి అని అడుక్కునే స్థాయి కి వచ్చిన లంబాడి ఎంఎల్ఏలు రాజీనామా చేయండి.**
**- మన జాతి అడుక్కునే జాతి కాదు - ఆదరించే జాతి లడాయి చేసి మరీ సాధించుకునే జాతి.**
**- దయచేసి లంబాడి ఎమ్మెల్యేలు జాతి పరువు తీయకండి.**
**- అడగకుండానే లంబాడీలకు మంత్రి పదవి ఇచ్చి, తండాలను గ్రామపంచాయతీ చేసిన ఘనత కేసీఆర్ దే -**
**లంబాడి జాతి ద్రోహి రేవంత్ రెడ్డి.!**
**- గుగులోతు భీమా నాయక్. లంబాడి హక్కుల పోరాట సంఘం రాష్ట్ర అధ్యక్షులు.**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చి 28,( నిజం న్యూస్).తెలంగాణ రాష్ట్రంలో నూతన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గెలిపించడంలో లంబాడీలు కీలకపాత్ర పోషించారని, అలాంటిది లంబాడి బిడ్డల చేత ఓట్లు వేయించుకొని చివరికి లంబాడి బిడ్డలను మోసం చేస్తున్న రేవంత్ రెడ్డిని తగిన గుణపాఠం చెప్తామని లంబాడి హక్కుల పోరాట సంఘం రాష్ట్ర అధ్యక్షుడుగుగులోతు భీమా నాయక్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. రేవంత్ రెడ్డి లంబాడీలపై కక్ష కట్టారని, అందుకే ఇప్పటివరకు మంత్రి పదవి ఇవ్వలేదని తెలిపారు.చివరికి లంబాడి ఎమ్మెల్యేలు మంత్రి పదవి అడుక్కునే స్థాయికి వచ్చారని, జాతి పరువు తీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.మన జాతి అడుక్కునే జాతి కాదని, లడాయి చేసి సాధించుకునే జాతి అని భీమ నాయక్ తెలిపారు, తక్షణమే లంబాడి జాతికి మంత్రి పదవి ఇవ్వకుంటే తండాల గ్రామ పంచాయతీ ఎన్నికలలో బుద్ధి చెప్తామని హెచ్చరించారు.

# గొర్బోలిని ఎనిమిదో షెడ్యూల్లో చేర్చాలని కేంద్రానికి సిఫార్సులు చేసినందున హర్షం

## - బాదావత్ సురేష్, చిన్న గూడూర్ మండల సేవాలాల్ సేన అధ్యక్షులు



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చ్ 28,( నిజం న్యూస్)బంజారా భాష గోర్బోలి నీ రాజ్యాంగం లోని 8 వ షెడ్యూల్ లో చేర్చాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిన్న శాసన సభలో తీర్మాణం చేసి కేంద్రానికి పంపించడం పై హర్షం వ్యక్తం చేసిన గిరిజనులు బాదావత్ సురేష్ చిన్నగూడూరు మండల సేవాలాల్ సేన అధ్యక్షులుబంజారా జాతి ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ గొప్ప హర్షించదగ్గ విషయం నిన్న రాష్ట్ర ప్రభుత్వం శాసనసభలో బంజారా లు మాట్లాడే భాష గోర్బోలిని రాజ్యాంగంలోని ఎనిమిదవ షెడ్యూల్లో చేర్చాలని కేంద్ర ప్రభుత్వానికి సిఫారసులు పంపించడం దానికి హర్షం వ్యక్తం చేస్తూ..బంజారాలు అనేక ప్రాంతాల్లో వేరువేరు రాష్ట్రాల్లో నివసిస్తున్న మేము మాట్లాడే భాష ఒకటే లిపి లేనటువంటి భాషగా ఇన్ని రోజులు రాజ్యాంగంలో గుర్తింపు లేదు అనేక సంఘాలుగా అనేక సంవత్సరాలుగా మా భాషను రాజ్యాంగంలోని ఎనిమిదవ షెడ్యూల్లో చేర్చాలని చెప్పేసి డిమాండ్ చేస్తున్నాం. ఈరోజు రాష్ట్ర ప్రభుత్వం శాసనసభలో తీర్మానం చేసి కేంద్రానికి పంపడం ముఖ్యమంత్రి గారికి అలాగే మంత్రులకు అందరికి కూడా బంజారా ప్రజా ప్రతినిధులకు ధన్యవాదాలు తెలియజేస్తూ వెంటనే కేంద్ర ప్రభుత్వం ఆమోదించాలని విజ్ఞప్తి చేస్తూ యావత్ బంజారా జాతి బిడ్డలు స్వీట్లు పంచుకొని సంబరాలు చేసుకోవడం జరిగింది.

# పది పరీక్షకు ఏడుగురు విద్యార్థులు గైర్హాజరు



జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) మార్చి 28: జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని 20 పరీక్షా కేంద్రాలలో భౌతిక శాస్త్రం పరీక్ష శుక్రవారం నాడు ప్రశాంతంగా నిర్వహించినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి యం.రాజేందర్ తెలియజేశారు. 3449 విద్యార్థులకు 3442 మంది విద్యార్థులు హాజరైనట్లు తెలిపారు. ఏడుగురు విద్యార్థులు గైర్హాజరైనట్లు తెలిపారు. సబ్ కలెక్టర్ శ్రీ మాన్ సింగ్ మహదేవ్పూర్ బాలురు %ట% బాలికల ఉన్నత పాఠశాలను సందర్శించారు. జిల్లా విద్యాశాఖ అధికారి యం.రాజేందర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చిట్యాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మొగుళ్లపల్లి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మొట్లపల్లి, సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల చిట్యాలను సందర్శించారు. ప్రభుత్వ పరీక్షల నియంత్రణ అధికారి మందల రవీందర్ రెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భూపాలపల్లి ఆశ్రమ పాఠశాల భూపాలపల్లి ల ను సందర్శించారు. రెండు ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలు జిల్లాలోని పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశాయి. పరీక్షా కేంద్రాలలో వైద్యము, విద్యుత్తు, రవాణా సౌకర్యము, పోలీసు బందోబస్తు, త్రాగునీటి సౌకర్యం తదితర మౌలిక వసతులు ఏర్పాటు చేసినట్లు ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి తెలిపారు.

# పార్థివ దేహానికి నివాళులు అర్పించిన మాజీ ఎంపీపీ నునవత్ రమేష్ నాయక్





గూడూరు ప్రతినిధి ఫిబ్రవరి 28 నిజం చెబుతాం గూడూర్ మండలం కోబల్ తండా గ్రామ పంచాయతీ పరిధిలోని మూడు గుడిసెల తండా వాసి బానోత్.హుస్సేన్ గారు అప్పు బాధ తో చనిపోగా అక్కడికి వెళ్ళి పార్థివ దేహానికి నివాళు లు అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి ప్రభుత్వం నుంచి ఆర్థిక సాయం అందేలాగా చేస్తానని భరోసా ఇచ్చిన గూడూరు మాజీ ఎంపీపీ సర్పంచ్ నూనావత్ రమేష్ నాయక్ వారితోపాటు మాజీ ఎంపీటీసీ ఇస్లావత్ స్వామి గూడూరు మాజీ వార్డు సభ్యుడు హెచ్ శివ మోహన్ బాలు నరేష్ నవీన్ తదితరులు పాల్గొన్నారు

# ఐడిఓసీలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ ఏర్పాటు





## - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మార్చి 28 (నిజం చెపుతాం)కలెక్టరేట్ లో నూతనంగా ఏర్పాటు చేసిన యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ ను శు క్రవారం కలెక్టర్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ మేనేజర్ సత్యనారాయణతో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ బ్యాంక్ ద్వారా ప్రతి రోజు నగదు, డిజిటల్ లావాదేవీలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఈ అవకాశాన్ని ఉద్యోగులు వినియోగించుకోవాలని తెలిపారు. బ్యాంక్ సిబ్బంది సమయ పాలన పాటిస్తూ మెరుగైన సేవలు అందించాలని కోరారు.కార్యక్రమంలో ఏవో భాను ప్రకాష్, డిపిఆర్ఓ సీతారాం, ఎల్ డి ఎం కౌశల్ కిషోర్ పాండే, ఏ ఎల్ డి ఎం సాయి, బ్రాంచ్ మేనేజర్ సతీష్, ఇతర బ్యాంక్ అధికారులు, ప్రభుత్వ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణం తీసిన కుటుంబ గొడవలు



గూడూరు ప్రతినిధి ఫిబ్రవరి 28 నిజం చెబుతాం గూడూరు మండలం కోబాల్ తండా గ్రామానికి చెందిన బాబోతు హుస్సేన్ తండ్రి నర్సింహా 36 సంవత్సరాలు అతడు హైదరాబాదులో ఆటో నడుపుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. ఇట్టి క్రమంలో భార్యాభర్తల మధ్య చిన్న గొడవ రావడం వల్ల జీవితంపై విరక్తి చెంది 24.03.2025 న హైదరాబాదు నుండి గూడూరు కి వచ్చి పురుగుల మందు త్రాగగా, చికిత్స పొందుతూ నిన్న మరణించడం జరిగింది. ఇట్టి విషయంలో మృతుడు తండ్రి బానోతు నరసింహ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయనైనది. ఎస్సై బి గిరిధర్ రెడ్డి

# ఆయిల్ పామ్ తోటలలో నల్ల కొమ్ము పురుగు నివారణ చర్యలు




## - జునుగు మరియన్న,జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ అధికారి.

మహబూబాబాద్, మార్చి.28,గురువారం తొర్రూరు, దంతాలపల్లి, నర్సింహులపేట, నెల్లికుదురు, మహబూబాబాద్ మండలాలలోని పలు గ్రామాలలో సాగులో ఉన్న ఆయిల్ పామ్ తోటలను జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ అధికారి జినుగు మరియన్న, వ్యవసాయ అధికారి ఆయిల్ ఫెడ్ ఫీల్డ్ అధికారులు పరిశీలించారు. ప్రస్తుతం తోటలకు నల్ల కొమ్ము పురుగు (రైనోసిరస్ బీటిల్) ఆశించే అవకాశం ఉన్నందున రైతులు నల్ల కొమ్ము పురుగు (రైనోసిరస్ బీటిల్) ఆశించకుండా తగు చర్యలు/జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. నల్ల కొమ్ము పురుగు నివారణకు రైతులు తీసుకోవలసిన చర్యలునల్ల కొమ్ము పురుగు ౧ండి ఎప్పటికప్పుడు మొక్కలను కాపాడుకోవాలని,లేత తోటల్లోని మొక్కలకు 20 గ్రాముల ఫోరేట్ గుళికలను మొవ్వ భాగంలో పెట్టాలని, కాపు కాసే తోటలలో లింగాకర్షక బుట్టలు వాడాలని, జీవ నియంత్రణ పద్దతులు పాటించినివారించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు పుష్పక్ యాదవ్ భారతీయ జనతా పార్టీలో చేరిక

## - కండువా కప్పి బిజెపి పార్టీలోకి ఆహ్వానించిన డి.నారాయణ జిల్లా అధ్యక్షులు



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మార్చి 28 (నిజం చెపుతాం)భారతీయ జనతా పార్టీ వనపర్తి పట్టణ అధ్యక్షులు ఎ.రాజశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో వనపర్తి మున్సిపాలిటీ 19 వ వార్డు సంబంధించిన టిఆర్ఎస్ పార్టీకి చెందిన వనపర్తి పట్టణ బీసీ సెల్ టిఆర్ఎస్ ప్రెసిడెంట్ పుష్పక్ యాదవ్ వార్డు మాజీ ప్రెసిడెంట్ పి బాలరాజ్ సాగర్, టిఆర్ఎస్వి నాయకులు పోతుల లపల్లి యుగేందర్ సాగర్ సీనియర్ నాయకులు పోతులపల్లి స్వామి సాగర్,చిన్న ఏ చంద్రకాంత్, వెంకటేశ్వర్లు, ఉందే కోటి శ్రీనివాసులు, ఎస్ చందు, చిన్న రవి, గోపాల కృష్ణ, శివ సాగర్, వెంకట్ ,భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు డి నారాయణ చేతులమీదుగా మరియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్ వెంకట్ రెడ్డి రాష్ట్ర ఓబిసి మోర్చా అధికార ప్రతినిధి శ్రీశైలం ఓబీసీ మోర్చా రాష్ట్ర కోఆర్డినేటర్ చిత్తారి ప్రభాకర్ జిల్లా ప్రధాన కార్యదర్శి రామన్ గౌడ్ జిల్లా ఉపాధ్యక్షులు కుమారస్వామి కోశాధికారి భాసెట్టి శ్రీనివాసులు, జిల్లా అధికార ప్రతినిధి తిరుమలేష్ అందరి సమక్షంలో కండువా కప్పి భారతీయ జనతా పార్టీ లో చేరడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు డి.నారాయణ మాట్లాడుతూ బిజెపి పార్టీలో చేరినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ మా పార్టీలో కుల రాజకీయాలు వారసత్వ రాజకీయాలు ఉండబోవు కేవలం పార్టీకి పనిచేసిన వ్యక్తులను మాత్రమే గుర్తించి వారి యొక్క భవిష్యత్తును పార్టీ నిర్ణయిస్తుంది కావున పార్టీ యొక్క నియమ నిబ్బంధనలకు కట్టుబడి పనిచేసి పార్టీ ఎదుగుదలలో మీ యొక్క కృషి తప్పనిసరిగా ఉంటే వనపర్తి మున్సిపాలిటీ చైర్మన్ కూడా కావచ్చు అని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది. పార్టీలో జాయిన్ అయిన పుష్పక యాదవ్ మాట్లాడుతూ గత 2008 నుంచి టిఆర్ఎస్ పార్టీలో పనిచేసే కేవలం ఒక నాయకుడిగానే మిగిలిపోయానని పనిచేసిన వ్యక్తులను పార్టీ గుర్తించలేదని పార్టీలను మారుస్తున్న వ్యక్తులకు మాత్రమే పెద్ద పీఠం కట్టబెడుతున్న టిఆర్ఎస్ పార్టీకి ఇక పని చేయడం విసుగు చెందాను. గత కొంతకాలంగా నరేంద్ర మోడీ చేస్తున్నటువంటి అనేక సంక్షేమ పథకాలు యువకులకు కేంద్ర ప్రభుత్వం నుంచి వస్తున్నటువంటి సంక్షేమ పథకాలు నచ్చే కేవలం భారతీయ జనతా పార్టీలో మాత్రమే పని చేస్తే ఒక గొప్ప నాయకుడిగా గల్లీ నుంచి ఢిల్లీ వరకు ఎదగా వచ్చానే నినాదం నరేంద్ర మోడీ నిరూపిస్తున్నారు. కాబట్టి ఎవరి బలవంత ప్రమేయం లేకుండా నేను నాతో పాటు నా మిత్ర బృందం అందరం కలిసి ఈరోజు భారతీయ జనతా పార్టీలో చేరినందుకు చాలా సంతోషిస్తున్నానని ఇకమీద జరగబోయే అన్ని కార్యక్రమంలో మా వంతు కృషి చేసి వనపర్తి మున్సిపాలిటీలో భారతీయ జనతా పార్టీ అత్యధిక కౌన్సిలర్లను గెలిపించుకునే దిశగా పనిచేస్తామని ఈ సందర్భంగా మీ అందరికీ తెలియజేస్తున్నానని చెప్పడం జరిగింది.

# మాకు జీతాలు ఇవ్వండి...



## - 1962 సిబ్బంది వేడుకలు.

ఏటూరునాగారం(ములుగు) మార్చి28 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:ములుగు జిల్లా 1962 పశు సంచార వాహన సేవ సిబ్బంది బాధ చెప్పలేనిది, తీరనిది కొన్ని నెలలుగా జీతాలు రాక,ప్రభుత్వం నిధులు విడుదల చెయ్యక అర్థాకలితో విధులకు హాజరై పండుగలకు ,కుటుంబ సభ్యుల సుఖ సంతోషాలకు దూరంగా ఉండి ,నెలవారీ ఖర్చులు చెల్లించక ఎవరికి చెప్పికోవాలో తెలియక సతమతం అవుతున్నారు.ఒకటి కాదు రెండు కాదు మూడు నెలల నుండి జీతాలు లేక తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని ములుగు జిల్లా మూగ జీవాలకు వైద్య సేవలు అందిస్తున్న 1962 సిబ్బంది ఆవేదనను వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 1962 కి నిధులు కేటాయించామని చెప్పిన సందర్భాలు గాలికి వదిలేశారని కనీసం అత్యవసర సేవలు చేసే సిబ్బందికి చెల్లించాల్సిన కొద్దిపాటి వేతనాలు కూడా చెల్లించకుంటే ఎలా అని వారి బాధను చెప్పుకొచ్చారు.తక్షణమే మాకు రావాల్సిన వేతనాలు విడుదల చేసి మమ్మల్ని అడ్డుకొని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా పని చేస్తున్న అన్ని జిల్లాల్లోని 1962 సిబ్బంది సమ్మె చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉన్నవారు డాక్టర్ అనూష,పారవేట్ ధనుంజయ్,హెల్పర్ శ్యామ్,క్యాప్టెన్ నవీన్ ఉన్నారు.

# సుంకిరెడ్డి సహకారంతో 35 మంది మహిళలకు ఉద్యోగావకాశాలు.



## - ఐక్యత ఫౌండేషన్ చైర్మన్,సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మార్చి 28 (నిజం చెపుతాం)నియోజకవర్గం నుండి ఇప్పటికే ప్రముఖ ఎలక్ట్రానిక్ కంపెనీలో 132 మంది మహిళలకు ఉద్యోగ అవకాశాలు కల్పించిన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్,టాస్క్- సి ఓ, ఓ, సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి నేడు కల్వకుర్తి నియోజకవర్గానికి చెందిన మరో 35 మంది మహిళలకు తుక్కగూడలోని ప్రముఖ ఎలక్ట్రానిక్ కంపెనీలో ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరిగింది..ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ...మహిళలకు మరిన్ని ఉద్యోగ అవకాశాలు అందిస్తూ,అన్ని సామాజిక వర్గాల మహిళలకు ఉపాధి అవకాశాలు పెంచేందుకు, ఆర్థికంగా స్వయం సమృద్ధం చేయడమే లక్ష్యంగా ఫౌండేషన్ పని చేస్తోందని,నియోజకవర్గ వ్యాప్తంగా మరింత మంది మహిళలు ఉద్యోగావకాశాలు కల్పించేందుకు తన వంతు ప్రయత్నం చేస్తున్నానని ఈ సందర్భంగా తెలియజేశారు..ఈ కార్యక్రమంలో...కంపెనీ ప్రతినిధులతో పాటు ఫౌండేషన్ సభ్యులు రచ్చ శ్రీరాములు,రవి యాదవ్, జాన్సీ,గంగా,తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి హై స్కూల్లో కరాటే ఆత్మ రక్షణ విద్య నేర్పించాలి...

## - దయ్యం రాజు కరాటే మాస్టర్



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మార్చి 28 (నిజం చెపుతాం తెలంగాణ గవర్నమెంట్ గత కొన్ని సంవత్సరాలుగా స్కూలు విద్యార్థులకు ప్రతి హై స్కూల్లో కరాటే ఆత్మ రక్షణ విద్య నేర్పించాలి అని గవర్నమెంట్ చెప్పడం జరిగింది. గత సంవత్సరం 27 12వ నెల 2024 రోజున కలెక్టర్ ఆదేశాల మేరకు ఏదుట్ల హైస్కూల్ కి మాస్టర్ రాజుని నియమించడం జరిగింది, మూడు నెలలు విద్యార్థులకు సెల్ఫ్ డిఫెన్స్ అండ్ ఆత్మ రక్షణ శిక్షణ ఇవ్వడం జరిగింది, విద్యార్థులు అందరూ మూడు నెలల నుంచి నాంచాక్ మరియు కర్ర సాము నేర్పించినందుకు, తెలంగాణ గవర్నమెంట్కి అలాగే మాస్టర్ కి ధన్యవాదాలు తెలుపుతున్నాము, ఏదుట్ల హై స్కూల్ విద్యార్థులు మాధవి మౌనిక గీత సంగీత అందరూ విద్యార్థులు సంతోషం వ్యక్తపరిచారు. కరాటే మాస్టర్ దయ్యం రాజు

# శత జయంతి ఉత్సవ ఆహ్వానం

**- మహాకవి డా. దాశరథి కృష్ణమాచార్యుల శత జయంతి ఉత్సవాలు**
**- మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి**




ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మార్చి 28 (నిజం చెపుతాం)దినం: 29-03-2025 (శనివారం)సమయం: సాయంత్రం 4:00 గంటలకు స్థలం: దాచలక్ష్మయ్య ఫంక్షన్ హాల్, కొత్తకోట రోడ్, వనపర్తి,తెలుగు భాష, సాహిత్యం, ఉద్యమ చరిత్రలో తనదైన ముద్ర వేసిన మహాకవి డా. దాశరథి కృష్ణమాచార్యులు శత జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించనున్నాము.మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆదేశానుసారం, ప్రతి వార్డులోని కనీసం 30 మంది ఈ కార్యక్రమానికి హాజరుకావాలని కోరుతున్నాము.అందరూ తప్పక హాజరుకావాలని కోరుకుంటూ,సభాపతి %డ% కమిటీ సభ్యులు

# స్థానిక సంస్థల ఎన్నికలు జరిపే దమ్ములేని సీఎం

**- కాంగ్రెస్ ను ఓడిస్తారన్న భయంతోనే వాయిదాలు**
**- బీఆర్ఎస్ జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మార్చి 28 (నిజం చెపుతాం)అధికారం కోసం అడ్డగోలు హామీలిచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి స్థానిక సంస్థల ఎన్నికలు జరిపే దమ్ము లేదని బీఆర్ఎస్ జిల్లా అధికార ప్రతినిధి తాజా మాజీ మున్సిపల్ చైర్మెన్ వాకిటి శ్రీధర్ ఎద్దేవా చేశారు.శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎన్నికల సందర్భంగా రాష్ట్ర ప్రజలకు చేసిన వాగ్దానాలు ఏఒక్కటీ అమలు చేయనందున, ఛీకొడుతారన్న భయంతోనే స్థానికం మాట ఎత్తడం లేదని అన్నారు. గ్రామ పంచాయతీలు స్పెషల్ ఆఫీసర్ల పాలనలో అస్తవ్యస్థంగా మారాయని, నిధులివ్వకుండా ప్రజల అవసరాలు ఎలా తీరుస్తారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. పాలకవర్గాలు లేనందున కేంద్ర ప్రభుత్వం పంచాయతీలకు, మండల, జిల్లా పరిషత్ లకు ఫైనాన్స్ కమీషన్ నిధులను



విడుదల చేయడం లేదని గుర్తు చేశారు.కనీసం రాష్ట్ర ప్రభుత్వ నిధులు కూడా ఇవ్వకపోవడం శోచనీయం అన్నారు. రాష్ట్రంలో పాలన పడకేసినా సరే తాము అధికార భోగాలు అనుభవిస్తే చాలన్న దురుద్దేశం పాలకుల్లో కనిపిస్తున్నదని దుయ్యబట్టారు.అనుభవం లేని పాలన చేస్తున్న సీఎం ప్రజలను బలిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.బీసీలకు స్థానిక సంస్థల




ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని చెప్పడం బూటకమని అన్నారు. రిజర్వేషన్లు ఖరారు చేసే అధికారం కేంద్ర ప్రభుత్వం, పార్లమెంటు, పరిధిలో ఉంటుందని తెలిసి కూడా ప్రజలను మభ్య పెడుతున్నారని విమర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తే ఓటర్లు కాంగ్రెస్ పార్టీకి కర్రు కాల్చి వాతపెట్టడం ఖాయమని వాకిటి హెచ్చరించారు.

# మజీద్ ఏ నూర్ కమిటీ అధ్యక్షుడిగా ఎండి జాన్...



తుంగతుర్తి మార్చి 28 నిజం చెపుతాం తుంగతుర్తి మజీద్ ఏ నూర్ కమిటీని గురువారం రాత్రి ముస్లింలు షబీఏ ఖదర్ సందర్భంగా స్థానిక మసీదులో కమిటీని ఏ క ౯ గ్రీ వ ం గా ఎ న్ను కు న్నా ర ు. అధ్యక్షుడిగా ఎండి జాన్ (విశ్రాంత ఉ పాధ్యాయులు) ఉపాధ్యక్షుడిగా ఎస్కే లాలు. కోశాధికారిగా ఎస్కే అమీర్. జనరల్ సెక్రెటరీగా ఎస్కే నజీర్. ఎండి అబ్దుల్. జాయింట్ సెక్రెటరీగా ఎస్కే కరీం. కమిటీ సభ్యులుగా ఎస్కే ఆటలు పీరా. ఎస్.కె మన్సూర్ అలీ. ఎస్ కే యాకూబ్. ఎస్ కే సిద్ధిక్. ఎస్కే అజీమ్. మసీద్ అభివృద్ధి కమిటీ సభ్యులుగా ఎస్ కే భాష. ఎస్కే అటల్ పీర. ఎస్ కే నజీర్ లు మసీద్ మౌజన్ గా ఆ ల్లి సాబ్ ఎన్నికయ్యారు

# హుజూర్ నగర్ లో జరిగే సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభను విజయవంతం చేయండీ...

హుజూర్ నగర్ మార్చి 28 నిజం చెపుతాం న్యూస్ముస్లిం మైనార్టీల సమావేశంలో మాట్లాడుతున్న డిసిసి మాజీ ఉ పాధ్యక్షులు షేక్ మన్సూర్ అలీఅభివృద్ధి ప్రదాత తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల పౌర సరఫరాల శాఖా మాత్యులు నలమాద ఉత్తంకుమార్ రెడ్డి ఆహ్వానం మేరకు తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి పేద కుటుంబంలోని రేషన్ కార్డుదారులకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రేషన్ షాపుల ద్వారా ప్రతి మనిషికి 6 కేజీల చొప్పున ఉచిత సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించడానికి మొట్టమొదటిసారిగా హుజూర్ నగర్ నియోజకవర్గానికి ముఖ్యఅతిథిగా మార్చి 30 ఆదివారం సాయంత్రం విచ్చేయుచున్న ముఖ్యమంత్రివర్యులు ఏ రేవంత్ రెడ్డి కి స్వాగతం పలకాలని రాష్ట్ర చరిత్రలో సన్నబియ్యం పంపిణీ చారిత్రక ఘట్టాన్ని సీఎం బహిరంగ సభను విజయవంతం చేయాలని హుజూర్నగర్ నియోజకర్గంలోని వివిధ హోదాల్లో ఉన్న కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు మరియు కాంగ్రెస్ పార్టీ అభిమానులు అన్ని వర్గాల అన్ని రంగాల ప్రజలు ఉత్సాహంగా భారీగా తరలివచ్చి సీఎం బహిరంగ సభను విజయవంతం చేయాలని డిసిసి మాజీ ఉపాధ్యక్షులు షేక్ మన్సూర్ అలీ శుక్రవారం హుజూర్నగర్ లో



జరిగిన ముస్లిం మైనార్టీల సమావేశంలోకోరారుజిల్లా వక్ఫ్ బోర్డ్ మాజీ డైరెక్టర్ షేక్ సైదా మాట్లాడుతూ అసంఘటితకార్మికులు శ్రామికులు కూడా అధిక సంఖ్యలో బహిరంగ సభకు తరలిరావాలని కోరారు హుజూర్నగర్ నియోజకవర్గ మైనార్టీ విభాగం అధ్యక్షులు షేక్ కరీం మాట్లాడుతూ నియోజకవర్గంలోని గ్రామాల నుంచి ముస్లిం మైనార్టీలు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు.



ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముస్లిం మైనార్టీ నాయకులు ఉస్మానియా మస్జిద్ కమిటీ మాజీ అధ్యక్షులు షేక్ బిక్కన్, షేక్ జాన్ సైదా, షేక్ జానీ పాషా, షేక్ మజీద్, షేక్ రజా అలీ బాబాషేక్ రసూల్, షేక్ ముస్తఫా, షేక్ మీరా, షేక్ మంజూర్ అహ్మద్ ముస్లిం మైనార్టీలు పాల్గొన్నారు.

# ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సర్వసభ్య సమావేశం



హుజూర్ నగర్ మార్చి 28 నిజం చెపుతాం న్యూస్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం హుజూర్ నగర్ సంఘ కార్యాలయం నందు వార్షిక సర్వసభ్య సమావేశం సంఘ అధ్యక్షులు జక్కుల నరేందర్ యాదవ్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. గత సంవత్సర కాలంలో సంఘం నందు జరిగినటువంటి ఆదాయ వ్యయాలను సంఘ సభ్యులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు కంచర్ల మధుసూదన్ రెడ్డి , ఇంగిరాల లక్ష్మీ , దేవవరం మల్లీశ్వరి గోసుల శ్రీను జక్కుల మల్లమ్మ దుగ్గి బ్రహ్మం, మీసాల శ్యామ్ సుందర్,భూక్య లచ్చిరాం నాయక్ రాయల వెంకటేశ్వర్లమరియు సెక్రటరీ పులిచింతల నరేందర్ రెడ్డి , రైతులు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# శ్రీ సీతారాము ల కళ్యాణానికి సమీక్ష సమావేశం ఏర్పాటు.

**- పట్టణంలోని పాత రామాలయం నందు నిర్వహించారు.**

నేరేడుచర్ల మార్చి 28( నిజం చెపుతాం న్యూస్ ):నేరేడుచర్ల పట్టణంలో మొట్ట మొదట నిర్మించిన ఆధ్యాత్మిక హిందూ ఆలయం శ్రీ సీతారామ ఆలయం. శ్రీరామనవమి వేడుకల సందర్భంగా శ్రీ సీతారామ స్వామి కళ్యాణం ఏర్పాట్ల సమీక్ష సమావేశం శుక్రవారం ఆలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ ప్రముఖులుకొణతం వెంకట్ రెడ్డి మాట్లాడుతూ నేరేడుచర్ల గ్రామం పుట్టినప్పటి నుండి నేటి వరకు అనేకమంది పుర ప్రముఖులు ఈ ఆలయం వేదికగా చేసుకొని శ్రీరామనవమి న శ్రీ సీతారామ చంద్ర స్వామి కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహిస్తూ వస్తున్నారని రానున్న శ్రీ రామనవమి స్వామి కళ్యాణానికి ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని శ్రీ సీతారామ కళ్యాణం కనులారా తిలకించి. స్వామి



కృపకు పాత్రులు కాగలరని కోరారు.భక్తులు తమకు తోచిన విధంగా ఆర్థిక సహాయ సహకారాలు అందించి తమ భక్తిని చాటుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పులిజాల రమణారావు, నాగండ్ల శ్రీధర్, బాల వెంకటేశ్వర్లు, కొన తం



ఆదిరెడ్డి, ధూళిపాల ధనుంజయ నాయుడు, తాటికొండ శ్రీనివాసరెడ్డి, నటరాజ్, పుల్లయ్య, నగేష్ నీల రామ్మూర్తి, శావయ్య గోపాలకృష్ణ, మధు, వాసు బలగం రాము తదితరు పాల్గొన్నారు

# పార్లమెంటులో వక్స్ బోర్డ్ చట్ట సవరణ బిల్లు నిరసనగా ఆల్ ఇండియా ముస్లిం సోదరులు పిలుపుమేరకు.




నేరేడుచర్ల మార్చి 28 (నిజం చెపుతాం న్యూస్ ):నేరేడుచేర్ల పట్టణం లోని ముస్లీం సోదరులు పార్లమెంట్ లో వక్ఫ్ బోర్డు చట్ట సవరణ బిల్లు కు నిరసనగా ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు పిలుపు మేరకు నేరేడుచర్ల పట్టణం లో ముస్లీం సోదరులు శుక్రవారం నమాజ్ తర్వాత నల్ల బ్యాడ్జిలు ధరించి పెద్ద మసీద్ దగ్గర శాంతియుతంగా నిరసన తెలియచేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో నేరేడుచెర్ల మసీద్ ముఫ్తీ షోయబ్ ఆలం, సదర్ ఇబ్రహీం భాయ్,ఖాదర్ ఖాన్,ఖాదర్ పాషా, ఖలిమ్ భాయ్,ఖాజా,హఫీజ్, గౌస్,హనీఫ్, ఖదీర్,యాకూబ్,నజీర్,ఇస్తియాక్, జాని మరియు ముస్లిం సోదరులు అందరూ భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిబిరం....

**- బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్స్ సేవలు అభినందనీయం-**
**- క్యాన్సర్ ను ముందస్తుగా గుర్తిస్తే చికిత్స సులభం అవుతుంది-**
**- కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి-**

కోదాడ, మార్చి 28 (నిజం చెపుతాం)బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్స్ పేదల కొరకు అందిస్తున్న సేవలు అభినందనీయమని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు. శుక్రవారం కోదాడ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత క్యాన్సర్ నిర్ధారణ పరీక్ష కేంద్రాన్ని డి ఎం హెచ్ ఓ కోటాచలంతో కలిసి ఆమె సందర్శించి మాట్లాడారు. పేదలు వ్యాధి నిర్ధారణ పరీక్షల కోసం ఖర్చులు భరించలేని వారికి అత్యాధునిక సౌకర్యాలతో కోదాడలో మొబైల్ వాహనం ద్వారా క్యాన్సర్ స్క్రీనింగ్ ఆరోగ్య సేవలు అందించడం సంతోషకరంగా ఉందన్నారు. అనంతరం పరీక్షల గురించి అక్కడ ఉన్న డాక్టర్లను సాంకేతిక సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. మన శరీరంలో జరిగే మార్పులను గమనించుకుంటూ తరచూ డాక్టర్లను సంప్రదించి పరీక్షలు చేపించుకోవాలన్నారు. కాగా ఈ వ్యాధి నిర్ధారణ పరీక్ష కేంద్రంలో 300 మంది వరకు క్యాన్సర్ పరీక్షలు చేయించుకున్నట్లు డిఎంహెచ్వో కోటా చలం తెలిపారు. ఈ కార్యక్రమంలోపిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ సామినేని ప్రమీల, డిసిహెచ్ఎస్ వెంకటేశ్వర్లు,హాస్పిటల్ సూపర్డెంట్ దశరథ, డిప్యూటీ డిఎంహెచ్వో జయ మనోరి, బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ జనరల్ మేనేజర్ ఆదిత్య, డాక్టర్లు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# ఉగాది పండుగ సందర్భంగాశ్రీ కోదండ రామాలయంలో పంచాంగ శ్రవణం..

**- కోదండ రామాలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించబడును.**
**- భక్తులందరూ పంచాంగ శ్రవణానికి హాజరు కాగలరు.**

నేరేడుచర్ల మార్చి 28/ నిజం చెపుతాం న్యూస్ :నేరేడుచర్ల లోని తహసిల్దార్ కార్యాలయం సమీపంలోని శ్రీ కోదండ రామాలయంలో తెలుగు సంవత్సరాది ఉగాది సందర్భంగా ఈనెల 30న ఆదివారం పాడ్యమి నూతన తెలుగు విశ్వ వసునామ సంవత్సరం ఉ దయం 11-00 గంటలకు అబిజిత్ లగ్నమున శ్రీ మొలుగు శ్రీనివాసాచార్యులచే పంచాంగ శ్రవణం నిర్వహిస్తున్నందున భక్తులందరూ పాల్గొని ఉగాది పచ్చడి, తీర్థ ప్రసాదాలు స్వీకరించగలరని మనవి.



## జక్కంపూడి కృష్ణమూర్తి విగ్రహ ఆవిష్కరణ కు సమాచార అవహానము



తల్లాడ మార్చ్ 28 (నిజం చెప్తాం) ఈరోజు తల్లాడ మండలం బిల్లుపాడు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు జక్కంపూడి కృష్ణమూర్తి ఇంటి వద్ద మండల నాయకులు గ్రామ పెద్దలు గ్రామ ప్రజలతో ప్రెస్ మీట్ పెట్టడం జరిగింది ఈ యొక్క ప్రెస్ మీట్ ఉద్దేశం 29 తారీకున ఐదు గంటలకు బిల్లుపాడు గ్రామంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు జక్కంపూడి కృష్ణమూర్తి విగ్రహ ఆవిష్కరణ రాష్ట్ర మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు ఎమ్మెల్యేలు అధికారులు మండల ప్రజలు గ్రామ ప్రజల సమీక్షంలో విగ్రహావిష్కరణ చేయటం జరుగుతుంది అందుచేత మండలాల్లో ఉన్న ప్రజలు నాయకుడు అధికారులు తప్పనిసరిగా రేపు రెండు గంటల నుండి హాజరు కాగలరని కృష్ణమూర్తి కుమారులు కిషోర్ రాము యొక్క ప్రెస్ మీట్ లో చెప్పటం జరిగినది అందుచేత ప్రజలు నాయకుడు అధికారులు యొక్క ఆవిష్కరణ జయప్రదం చేయగలరని వేడుకుంటున్నాను

## జూలూరుపాడు మండలంలోని పత్తి ఉపమార్కెట్ ను శాశ్వత మార్కెట్ గా తక్షణమే అమలు చేయండి

**- మండల ప్రజా సంఘాల జేపీసీ**

మార్చి28 నిజం చెపుతాం న్యూస్ వైరా ప్రతినిధిభద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలంలోని ఉపమార్కెట్ ను శాశ్వత మార్కెట్ గా ఏర్పాటు చేసి తక్షణమే అన్ని సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంప్ ఆఫీసు పర్సనల్ సెక్రెటరీకి ఖమ్మం జిల్లా జాయింట్ కలెక్టర్ కి జిల్లా వ్యవసాయ శాఖ అధికారికి సమస్యలతో కూడిన వినతి పత్రాలను ఇవ్వటం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అఖిలభారత ఐక్య రైతు సంఘం రాష్ట్ర నాయకులు ధర్మ ఎల్ హెచ్ పి ఎస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కేశవ్ నాయక్ గిరిజన సంఘం జిల్లా నాయకులు బానోతు మధు నాయక్ ఎల్ హెచ్ పి ఎస్ వైరా నియోజకవర్గ ఇన్చార్జి లకావత్ నాగేశ్వరావు నాయక్ మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జూలూరుపాడు మండలం ఉప మార్కెట్ గా గత 20 సంవత్సరాల నుండి ఏర్పాటయి పత్తి పంట అమ్మకాలు కొనుగోలు జరుగుతూ ఉంది ఈ మార్కెట్ పరిధిలో అనేకమంది నిరుద్యోగులు ఉపాధి అవకాశాలు మెండుగా దొరుకుతున్నది హమాలీలు వారి జీవన విధానం కొనసాగుతుంది ఈ మార్కెట్ లావాదేవీలు ప్రభుత్వానికి షేస్ రుసుముగా సుమారు మూడు కోట్ల రూపాయలు పైన ఆదాయం అర్జిస్తుంది కానీ ఉపమార్కెటును శాశ్వత మార్కెట్టు డెవలప్మెంట్ చేసే దాంట్లో ప్రభుత్వం వైఫల్యం చెందుతుంది ఈ మార్కెట్ కు జూలూరుపాడు రెవిన్యూ శాఖ వారు 10 ఎకరాల భూమి కేటాయించినప్పటికీ దానికి అభివృద్ధి చేసే దాంట్లో అధికారులు విఫలం చెందుతున్నారు ఉప మార్కెట్ ను తక్షణమే అభివృద్ధి చేసి రైతులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించే విధంగా మార్కెట్ వ్యవసాయ అధికారులు చర్యలు చేపట్టాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ



కార్యక్రమంలో రైతులు హమాలీ కార్మికులు ప్రజా సంఘాల జేపీసీ నాయకులు పాల్గొన్నారు

## తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శిగా చంద్ర నరేంద్ర కుమార్




– రోజురోజుకు అప్పుల ఊబిలో కూరుకుపోతున్న రైతాంగం

మార్చి 28 నిజం చెపుతాం న్యూస్ వైరా ప్రతినిధితెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శిగా చంద్ర నరేంద్ర కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఈనెల 25 26 27 తేదీలలో నిజామాబాద్ పట్టణంలో జరిగిన రాష్ట్ర రైతు సంఘం మూడవ రాష్ట్ర మహాసభలో ఈ మేరకు ఎన్నుకున్నారు109 మందితో నూతన రాష్ట్ర కమిటీని 21మంది నూతన ఆఫీస్ బేరర్లుగా ఎన్నికైనట్లు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో రోజురోజుకు రైతాంగం హీనమైన పరిస్థితిలోకి నెట్టి వేయబడుతున్నారని పాలకప్రభుత్వాల దివాలాకోరు రాజకీయ విధానాలతో రైతులు ఆత్మహత్యల పాలు అవుతున్న ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నాయని ఆయన అన్నారు అప్పుల ఊబిలో కూరుకుపోయిన రైతాంగానికి దేశవ్యాప్తంగా ఉన్న ఏడు లక్షల కోట్లరుణం మాఫీ చేయడానికి కుంటి సాకులు చెబుతున్నకేంద్ర ప్రభుత్వం మోడీ అధికారంలోకి వచ్చాక 16.5లక్షల కోట్లు కార్పొరేట్ కంపెనీలకుబుణాలు రైట్ ఆఫ్ చేసివాళ్ళఎగవేతకుదోహదపడ్డాడని 758 మంది రైతులు ప్రాణత్యాగం చేసి వేలాది మంది రైతులు ఢిల్లీని ముట్టడించి నల్ల చట్టాల రద్దు చేయిస్తే మళ్లీ జాతీయ మార్కెట్ విధానం పేరుతో దొడ్డిదారిన ప్రవేశపెట్టాలని చూస్తుందన్నరు.

## ఉగాది-హిందువుల జ్ఞాన పునాది! యుగంఆది=యుగాది! ఈ నూతన ఉగాది! పండుగతో ప్రజలందరి జీవితాలలో కొత్త వెలుగులు నింపాలి

**- మనిషి జీవితం షడ్రుసుల సమ్మేళనం అది హిందువులకు ఉగాది నుండే ఆరంభం**

మార్చి 28: (నిజం చెపుతాం న్యూస్) వైరా ప్రతినిధితెలుగు రాష్ట్ర ప్రజలకు భాషాపరంగా యుగాది సరియైన పదం నూతనకల్పంలో జగత్తును సృష్టిని బ్రహ్మ ప్రారంబించిన రోజు ఆరు రుచుల కలయికతో అనారోగ్యాలను అంతం చేసేది ఉగాది హిందువుల పండుగల సాంప్రదాయాలకు మొదలు ఉగాది వరాహమిహిరుడు ఈ ఉగాది నాడే పంచాంగాన్ని పరిచయం చేశాడని అంటారు ఉగాది పండుగ రోజున ప్రజలు తెల్లవారకముందే నిద్రలేచి కాల కృత్యాలు తీసుకుని తలకు స్నానం చేసుకొని కొత్త బట్టలు ధరించి ఇష్ట దైవానికి పూజలు చేసి షడ్రుసుల పచ్చడిని ఆరగించాలి ఆరోగ్యమే మహాభాగ్యాన్ని కలిగించేది ఉగాది పచ్చడి తీపి ఉప్పు చేదు వగరు పులుపు కారం సమపాళ్లలో కలిపి ఈ పచ్చడిని తయారు చేస్తారు తీపి కి బెల్లం ఉప్పునకు ఉప్పు చేదుకు వేపపూత వగరుకు మామిడి ముక్కలు పులుపుకు చింతపండు కారమునకు మిరియాలు వాడతారు వీటికి తోడు జీలకర్ర అరటి పళ్ళు ఎండు ద్రాక్ష జీడిపప్పు వంటివి కూడా కలిపి గొప్ప ఔషధంగా ఆరగిస్తారు ఈ పచ్చడిని ఒక పక్షం రోజులు సేవిస్తే వాత పిత్త కపములకు చెందిన రోగాలన్నీ పటాపంచలవుతాయని వైద్యశాస్త్రం చెబుతోంది ఎవరికి ఏది ఉందో,ఏది లేదో మనకు తెలియదు ఎవరికి ఏది అనుకూలమో,ఏది ప్రతి కూలమో మనం చెప్పలేం కానీ ఒక్కటి మాత్రం ఖచ్చితంగా చెప్పగలను ఎవరికి ఏది ఉన్నా,ఎవరికి ఏది లేకపోయినా అందరికీ అన్నీ అనుకూలంగా ఉండవు అని మాత్రం నిస్సందేహంగా చెప్పగలను ఒకవేళ నేడు ఉన్నా,రేపు ఉంటాయని చెప్పలేము పరిస్థితులు మారుతూ ఉంటాయి పరిస్థితులు మారుతూ ఉంటే, వాటితోపాటు మన మనస్సు కూడా మారటం ప్రారంభిస్తే, ఇక సుఖమనేది జీవితంలో కుందేటి కొమ్మే అవుతుందిఅవి నావి అనుకుంటే వాటికి సంబంధించి కోరుకున్నవి రావచ్చు వచ్చినవి అలాగే ఉంటాయని చెప్పలేం వచ్చేవి ఏవైనా పోయేందుకే వస్తాయి ఒకదాని కారణంగా సుఖం వస్తే,ఆ సుఖానికి కారణమైనది దూరం కాగానే సుఖం కూడా దూరమవుతుంది ఈ ప్రపంచంలో సుఖాల్ని ఏరుకొనేది మనమే పారేసుకొనేది కూడా మనమే స్నేహం ఉండొచ్చు మోహం ఉండకూడదుజీవితంలో ఏం జరుగుతుందో,ఏం జరగదో అనే విషయంలో సందేహం ఉండవచ్చు చావు విషయంలో సందేహం లేదు

ఉన్నకాలం విలువైంది వినియోగించుకోవటమే జ్ఞానం ఇదే కావాలి జీవితంలో క్రొత్తదనం వస్తోంది”ఉగాది అది జ్ఞానానికి




ఆది అనాదిగా వస్తున్న అజ్ఞానాన్ని అంతం చేసేందుకు నాంది కావాలి ఇది జీవితం తియ్యని సుఖాలు ఉంటాయి చేదు బాధలు ఉంటాయి మ్రింగలేని వనరులు ఉంటాయి ముప్పు తెచ్చే ఉప్పులు ఉంటాయి. కారాలు నూరి ప్రయోజనం లేదు అందనివి పులుపు ఉగాది పచ్చడి తిందాం పంచాంగం విందాం ప్రజలందరికీ జర్నలిస్ట్ గోగులు వెంకటేశ్వర్లు జూలురుపాడు మండలం కాకర్ల వారిశ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు

## గోరు బోలి (లంబాడి) భాషకు అరుదైన గౌరవం తెలంగాణ అసెంబ్లీ చరిత్రాత్మక నిర్ణయం



లంబాడి భాషాభిమానులకు గర్వకారణంమార్చి 28 నిజం చెపుతాం న్యూస్ వైరా కాన్స్టెన్సీతెలంగాణ ప్రభుత్వం గోరు బోలి (లంబాడి) భాషను భారత రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్‌లో చేర్చేందుకు ఏకగ్రీవ తీర్మానం చేసి కేంద్రానికి పంపిన సందర్భంగా వైరా నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ మాలోత్ రాందాస్ నాయక్ నేతృత్వంలో లంబాడి ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డిని కలసి కృతజ్ఞతలు తెలిపారుభాషా పరిరక్షణలో మరో కీలక ముందడుగఇది లంబాడి భాషాభిమానులకు గొప్ప గర్వకారణంఈ చారిత్రక నిర్ణయాన్ని స్వాగతిస్తూ,భాషా హక్కుల సాధన కోసం తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న ముందడుగు ప్రశంసనీయం.

## నాణ్యత ప్రమాణాలు గాలికి వదిలేసిన రోడ్ కాంట్రాక్టర్

**- ఎక్కడ చూసినా నాణ్యత లోపం**
**- కాంట్రాక్టర్ నిర్లక్ష్య%శీ% ఇక్కడ పూర్తిగా కనిపిస్తుంది**
**- పట్టించుకునే అధికారులె చూసి చూడనట్టు వదిలేస్తున్నారు**
**- అధికారుల నిర్లక్ష్యం ఎంత ఉందో ఇక్కడొకనపడుతుంది**
**- దీనిని పట్టించుకునే నాధుడే లేడా అని గ్రామ ప్రజలు వాపోతున్నారు**
**- ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క నియోజక వర్గంలో ఇలా జరిగితే మిగతా చోట్ల పరిస్థితి ఏంటి**

బోనకల్ ,మార్చి 28. నిజం చెపుతాం:అధికారుల పర్యవేక్షణ కరువై, తగిన ప్రమాణాలతో పోయకపోగానాణ్యత ప్రమాణాలు గాలికి వదిలేస్తారు.. చేసిందే పనిగా చేసుకుంటుపోవడం.. సంబంధిత అధికారులు కనీసం అటు వైపు కన్నెత్తి చూడటం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు, కోట్ల రూపాయాల పనులను మమ అన్పించి చేతులు దులుపుకోవడం ఇది బోనకల్ మండలం పరిధిలో జరుగుతున్న బీటీ రోడ్డు నిర్మాణ పరిస్థితి.

**నాణ్యత నామమాత్రమే...**

బోనకల్ మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామం నుంచి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్స్ నిర్మించనున్న వైపుగా డబల్ రోడ్డు పాతరలపాడు గ్రామం వరకు 2.77కోట్ల రూపాయల నిధులు మంజూరయ్యాయి, గత ఏడాది మార్చి10న రోడ్డు నిర్మాణ పనులకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క శంకుస్థాపన కూడా చేయడం జరిగింది,ఆబీటీ రోడ్డు నిర్మాణ పనులు దక్కించుకున్న సదరు కాంట్రాక్టర్ మూడు నెలల కిందట నిర్మాణ పనులను ప్రారంభించింది.ప్రభుత్వ నిబంధనల ప్రకారం 3.15 కిలోమీటర్ల దూరానికి 3.75 మీటర్ల వెడల్పు మొదటి లేయర్ గా మట్టి,12 ఇంచులుగా రెండు లేయర్ల మిక్స్డ్ కంకర,బీటీ వేయాలి.అయితే సంబంధిత అధికారుల పర్యవేక్షణలో పనులు ప్రారంభించాల్సి ఉండగా నిబంధనలకు తూట్లు పొడుస్తూ కాంట్రాక్టర్లు పనులు ప్రారంభించారనే విమర్శలు వస్తున్నాయి.మట్టి లేయర్ నిబంధన కంటే అధికంగా పోసి చదును చేసి పైన నామమాత్రంగా కంకర లేయర్లు,తారు వేసినట్లు స్దానిక రైతులు పేర్కొంటున్నారు.కాంట్రాక్టర్ నాణ్యత ప్రమాణాలు పాటించకుండా పనులు చేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఇష్టారాజ్యంగా పనులు చేస్తూ నిబంధనలు తుంగలో తొక్కుతున్నారు.చాలా ప్రదేశాలలో కాల్వలు ప్రమాదకరంగా ఉన్నా పట్టించుకోకుండా వ్యవహరిస్తున్నారని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**పొలాల తూముల ఏర్పాటు పై ఫిర్యాదు..**

రోడ్డు నిర్మాణంలో భాగంగా ఎక్కువ భాగం పనులు కాల్వల వెంబడి వేస్తున్నారు. అయితే ప్రధాన కాల్వ నుంచి పంట పొలాలకు నీరందించే పైపులను తొలగించి తక్కువ వెడల్పు గల పైపులు వేస్తున్నారని అక్కడక్కడ వినిపిస్తుంది. రైతులకు నష్టం జరిగే విధంగా పైపులు వేయడం వలన రాబోయే రోజుల్లో పంటలకు నీరందే విషయంలో ఇబ్బందులు తలెత్తుతాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పైపులు వేసిన చోట సైడ్



వాల్ కూడా కట్టకుండా వదిలేశారు. దీనివల్ల ప్రమాదాలు జరగనున్నట్లు రైతులు వాపోతున్నారు.

**నిబంధనలు పాటించాల్సిందే.. మొండితోక నవీన్ కుమార్,ఏఈ**

రోడ్డు నిర్మాణంలో ప్రభుత్వ నిబంధనలు పాటించాల్సిందే. పైపుల వేసిన చోట కల్వర్టు నిర్మించాలి, చిన్న పైపులు వేసిన చోట వాటిని తొలగించి 1 మీటర్ పైపులు వేయాలని కాంట్రాక్టర్ ను ఆదేశించాం. రోడ్డు పనుల పై త్వరలో పర్యవేక్షణ చేస్తాం.

## సాగర్ నీరు అందక గోవిందాపురం ఏ గ్రామ రైతుల అవస్థలు




బోనకల్, మార్చి 28. నిజం చెపుతాం:తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ కు సరిహద్దు ఆంధ్ర ప్రాంతంలో ఉన్న 42 ఎల్ కాల్వ ద్వారా తెలంగాణ ప్రాంతంలో ఉన్న గోవిందాపురం ఏ, మోటమర్రి గ్రామాలకు సాగునీరు వస్తుంది. కానీ గడిచిన రెండు నెలల నుంచి ఆంధ్ర ప్రాంతంలో ఉన్న ఊటీని పగలగొట్టి అక్కడి రైతులు నీరు గోవిందపురం, మోటమర్రి గ్రామాలకు రానివ్వకుండా చేస్తున్నారు. ఆంధ్ర ప్రాంత ఎన్ఎస్పి అధికారులకు ఎన్నిసార్లు విన్నవించిన, ఏటువంటి చర్యలు మరమ్మత్తులు చేపట్టలేదు. దానికి ఫలితంగా ప్రస్తుతం గోవిందాపురం ఏ గ్రామంలో యాసంగి వరి పంటలు పొట్ట దశలో ఉన్న రైతులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఉన్నందున కనీసం తెలంగాణ ప్రాంతాధికారులైన దీని మీద స్పందించాలని, పై అధికారులతో మాట్లాడి, ఆరుగారాలు కష్టపడి పండించిన పంటన చేతికొచ్చే సమయంలో ఆదుకోవాలని, రైతులు తమ ఆవేదన వ్యక్తం చేస్తూ అధికారులను వేడుకుంటున్నారు.

## ఉత్తమ ప్రదర్శన కనబరిచి తృతీయ స్థానాన్ని కైవసం

**-_భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్ జట్టు సభ్యులుఅభినందించిన బిటిపిఎస్ చీఫ్ ఇంజనీర్ బి.బిచ్చన్న**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో సత్యనారాయణ మార్చి 28 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం టీజీ జెన్కో ఇంటర్ ప్రాజెక్ట్స్ షటిల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ గత మూడు రోజులుగా కాకతీయ థర్మల్ పవర్ స్టేషన్ చెల్పూర్ నందు నిర్వహించగా పోటీలో పాల్గొన్న భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్ జట్టు సభ్యులు పాల్గొని ఉత్తమ ప్రదర్శన కనబరిచి టీం ఈవెంట్ నందు తృతీయ స్థానాన్ని కైవసం చేసుకోవడం జరిగింది.ఈ సందర్భంగా జట్టు సభ్యులు బిటిపిఎస్ చీఫ్ ఇంజనీర్ బి.బిచ్చన్నని మర్యాదపూర్వకంగా కలవగా, సభ్యులను అభినందించారు. కార్యక్రమంలో సి ఈ మాట్లాడుతూ ఉద్యోగుల యొక్క సంక్షేమమే సంస్థకు ముఖ్యమని, సంస్థ అభివృద్ధిలో ప్రతి ఒక్క ఉద్యోగి భాగస్వామి కావాలని, ఉద్యోగ బాధ్యతలను క్రమశిక్షణతో నిర్వహించాలని, సంస్థను ఉత్పత్తిలో అగ్రభాగాన



నిలపాలని తెలిపారు. క్రీడాకారుల కోసం త్వరలోనే అన్ని హంగులతో క్రీడా ప్రాంగణాలు నిర్మించనున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఈ అడ్మిన్ పి పార్వతి , డి ఈ మురళి కృష్ణ స్పోర్ట్స్ సెక్రటరీ కల్తీ నరసింహారావు, జట్టు మేనేజర్ జి వెంకట్, కెప్టెన్ బిసత్యనారాయణ, సభ్యులు డి సతీష్ రెడ్డి, బి శ్రీనివాసులు, వై శ్రీనివాస్, కే శ్రీకాంత్, డి సురేష్, బి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## -వేసంగి వరి పంట చేతికొచ్చినట్లే..



**-కళకళలాడుతున్న పంట.. పొలాలు.. రైతు కళ్ళల్లో ఆనందం..**

చర్ల మార్చి 22 నిజం న్యూస్ ) వేసంగి. వరి పంట చేతికొచ్చింది.. ఎక్కడ చూసినా పంట పొలాలు కలకలలాడుతున్నాయి. మండల పరిధిలోని పెద్ద మిడిసిలేరు తాలి పేరు మధ్యతరహా ప్రాజెక్టు ఎడమ కాలువ ద్వారా వేసవి వరి పంటకు ప్రాజెక్టు అధికారులు సాగునీరు విడుదల చేశారు. చర్ల దుమ్ముగూడె. రెండు మండలాల రైతులు వరి సాగు సేద్యంచేసారు. కాలువ కింద సుమారు 5200 ఎకరాలు వరి తో పాటు మిర్చి సాగు చేసారు చివరి భూముల వరకు నీరు అందడంతో ఎక్కడ చూసినా వరి పొలాలు కళకళలాడుతున్నాయి. ఒక ఎకరాకు 30 నుండి 40 బస్తాలు దిగుబడి రావచ్చునని రైతన్నలు తెలిపారు దీంతో రైతుల కళ్ళల్లో ఆనందం వ్యక్తం అవుతుంది .



# గచ్చిబౌలి స్టేడియంలో ఘనంగా 4వ కియో నేషనల్ కరాటే ఛాంపియన్షిప్ పోటీలు..

**- శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్.**

శేరిలింగంపల్లి, మార్చి 28 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - శరిలింగంపల్లి లోని గచ్చిబౌలి స్టేడియంలో తెలంగాణ ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు స్పోర్ట్స్ అథారిటీ అఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో టిపిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన "4వ కియో నేషనల్ కరాటే ఛాంపియన్షిప్" పోటీల కార్యక్రమంలో తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ , రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ , తెలంగాణ స్పోర్ట్స్ కౌన్సిల్ ఛైర్మెన్ శివసేన రెడ్డి , గౌరవ ఇంటర్నేషనల్ కరాటే ఛాంపియన్ నిఖత్ జరీన్, గౌరవ మాజీ అంతర్జాతీయ క్రికెట్ కెప్టెన్ అజారుద్దీన్ గౌరవ ఎంబీసీ ఛైర్మెన్ జెరిపేటి జైపాల్, గౌరవ మాదాపూర్ కార్పొరేటర్ జగదీశ్వర్ గౌడ్తో కలిసి శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ...తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పోర్ట్స్ కొరకు ప్రత్యేక శ్రద్ధతో తగిన సౌకర్యాలను సమకూర్చి క్రీడాకారులను ప్రోత్సహించడం చాలా సంతోషదాయకం అని అన్నారు. క్రీడాకారులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ క్రీడలలో ప్రతిభాపాటవాలను ప్రదర్శించి రాష్ట్రానికి, దేశానికి మంచి పేరు ప్రతిష్టలు తేవాలని, క్రీడాకారులకు సహకరిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి హార్దిక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్టుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో గోపాల్ యాదవ్, నేషనల్ కరాటే అసోసియేషన్ మెంబెర్స్ తదితరులు పాల్గొన్నారు.

# ఏం ఆర్ వై ఫౌండేషన్ ద్వారా గాచిబోల్లి గ్రామంలో రమజాన్ సందర్భంగా రేషన్ కిట్లు పంపిణీ



శేరిలింగంపల్లి, మార్చి 28 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - గాచిబోల్లి గ్రామం (స్ట్రీట్ రోడ్ నెం. 3)లోని నిరుపేద ముస్లిం కుటుంబాలకు ఏం ఆర్ వై ఫౌండేషన్ ద్వారా రమజాన్ పండుగ సందర్భంగా రేషన్ కిట్లు పంపిణీ చేయడం జరిగింది. మార్చి 30న రమజాన్ పండుగను సందర్భంగా, ఈ సహాయాన్ని "రమజాన్ తోహఫా"గా పేర్కొంటూ, ఏం ఆర్ వై ఫౌండేషన్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ సహాయం పొందే కుటుంబాలకు ఇది ఒక అర్థవంతమైన మద్దతుగా మారుతుందని మేం ఆశిస్తున్నాము. ఈ సందర్భంగా ఏం ఆర్ వై ఫౌండేషన్ ఫౌండర్ మరియు చైర్మన్ శ్మరబోయిన రవి యాదవ్ మాట్లాడుతూ "రమజాన్ పవిత్ర మాసంలో నిరుపేద ముస్లిం సోదరుల కుటుంబాలకు సహాయం చేయడం ఒక పవిత్ర కర్తవ్యం. ఈ రేషన్ పంపిణీ కార్యక్రమం ద్వారా, మీకు-మాకు మధ్యగల బంధం మరింత బలపడుతుంది. బీఆర్ఎస్ పాలనలో కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు మైనార్టీల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు అమలు చేశారు. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం తన 16 నెలల పాలనలో ఏమి చేసిందో మీరే బాగా తెలుసు. బీఆర్ఎస్ రోజుల్లో ప్రతి రమజాన్ నాడు నిరుపేద ముస్లిం కుటుంబాలకు రమజాన్ గిఫ్ట్ ఇవ్వడం జరుగుతుండేది. కానీ ఈ రోజు కాంగ్రెస్ ప్రభుత్వంతో ఆ 'రమజాన్ తోహఫా బంధ్' అయిపోయింది." స్థానిక ప్రజలు, సామాజిక కార్యకర్తలు మరియు ఫౌండేషన్ వాలంటీర్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. "సమాజంలోని వెనుకబడిన వర్గాలకు సహాయం చేయడం మన అందరి బాధ్యత. ఏం ఆర్ వై ఫౌండేషన్ ఇలాంటి సేవలను కొనసాగిస్తుంది.

# నేతాజీ నగర్ కాలనీలో ప్రపంచ జల దినోత్సవం నీటి పొదుపు అవగాహన...

**- భేరి రామచందర్ యాదవ్.-**




శేరిలింగంపల్లి, మార్చి 28 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - చ్చిబౌలి డివిజన్ నేతాజీ నగర్ కాలనీలో వరల్డ్ వాటర్ డే నీటిని వృధా చేయకూడదు అని అవగాహన కలిగించిన కాలనీ అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్ ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా జలమండలి ఆఫీస్ పెట్ డివిజన్ 15 ఆధ్వర్యంలో ఇంకుడు గుంతల పునరుద్ధరణ ఇంకుడు గుంతల పై అవగాహన కార్యక్రమాలని హైదరాబాద్ మెట్రో వాటర్ బోర్డ్ జలమండలి ఆధ్వర్యంలో పది రోజులపాటు అవగాహన కార్యక్రమాల్ని నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ఈరోజు నేతాజీ నగర్ కాలనీ యందు అవగాహన ర్యాలీ మరియు ఇంటింటి ప్రచారాన్ని కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి కాలనీ ప్రెసిడెంట్ రామచంద్ర యాదవ్ పాల్గొన్నారు వారు పాల్గొని జల సంరక్షణే మన సంరక్షణ ఉపరితల , భూగర్భ జలాన్ని కాపాడుకోవాల్సిన అవసరం మన అందరి పైన ఉంది ప్రతి ఒక్కరు కూడా నీటి సంరక్షణ భాగస్వాములు కావాలి నీటి సంరక్షణ అనేది మానవజాతి మనుగడ కోసం వాటర్ బోర్డు దాదాపు కొన్ని కోట్ల రూపాయల ఖర్చు చేసి గోదావరి కృష్ణ సింగూరు నుండి నగరానికి నీరు సరఫరా చేస్తున్నారు ఎంతో ఖర్చుతో ఈ కార్యక్రమాన్ని జల మండలి నిర్వహిస్తుంది కాబట్టి ప్రజలందరూ కూడా అప్రమత్తంగా ఉంటూ నీటి వృధా చేయకుండా నీటి సంరక్షణలో భాగస్వాములు కావాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో కే నరసింహ యాదవ్, కాలనీ వైస్ ప్రెసిడెంట్ రాయుడు, యూత్ ప్రెసిడెంట్ డీజే భవన్, మణికంత, నరేష్ నాయక్, శంకర్ మార్వాడి, లక్ష్మణ్ నాయక్, వేణు మాధవ్, మహిళా సోదరీమణులు లక్ష్మమ్మ, జయమ్మ, కృష్ణవేణి, ఇందిరా బాయ్, కాలనీ పెద్దలు యువజన నాయకులు మహిళా సోదరులు మరియు కాలనీలోని ప్రజలందరూ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది ప్రజాహిత ఎన్జీవో హెడ్ కొండపల్లి జయశంకర్ మాట్లాడుతూ వరల్డ్ వాటర్ దే సందర్భంగా ఐక్యరాజ్యసమితి వారు హిమనీ నదాలు కాపాడండి అనే థీమ్ ని తెలియజేస్తున్నారు పర్యావరణాన్ని కాపాడినప్పుడే మంచు దిబ్బలు కాపాడబడతాయి హీమనీ నదాలు కరిగిపోయాయి అంటే భూమిపైన నీటి సాంద్రత నీటి యొక్క లభ్యత తక్కువవుతుంది తద్వారా నీటి కరువు వచ్చే పరిస్థితులు ఏర్పడతాయి వాటర్ బోర్డ్ సిబ్బంది మరియు ప్రజాహిత సభ్యులు పవన్ కుమార్, ఆదర్శ్ , క్రాంతి ఎన్జీవో జయశంకర్ పాల్గొన్నారు.

# నీటి సంరక్షణ మనందరి బాధ్యత...




గండిపేట్, మార్చి 28 (నిజం చెపుతాం): నీటిని పొదుపుగా వాడుకుంటేనే మన భవిష్యత్తు తరాలకు నీటిని అందించగలుగుతామని నీటి సంరక్షణ ప్రతినిధి దొరబాబు తెలిపారు. లంగర్ హౌస్ కాళిదాసుపుర లలితా నగర్ లోని ఏర్పాటు చేసిన నీటి సంరక్షణ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ నీటిని వృధా చేయకుండా తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అంతేకాకుండా బస్తీలోని ప్రతి ఇంటి ముందు నీటి ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకుంటే వేసవిలో వచ్చే నీటి ఎద్దడిని అరికట్టవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో బస్తీ వాసులు ప్రకాష్ బాబు, విజయ్ ప్రకాష్ తివారి, సతీష్ ప్రసాద్ తివారి, రఘువీర్ ప్రసాద్ తివారి, సదానంద్ ప్రసాద్ తివారి, మోహన్ సింగ్, కృష్ణ, బాబురావు, జ్ఞానేశ్వర్ దయాల్ తివారి, దేవేందర్ తివారి, రవీంద్రనాథ్ తివారి తదితరులు పాల్గొన్నారు.

# బైకు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు- కేసు నమోదు

**- సిఐ వేణుగోపాలరావు..**

మాడ్గుల మార్చి 28 (నిజం చెపుతాం):మాడ్గుల మండల కేంద్రానికి చెందిన తాటికోలు శ్రీశైలం గురువారం రాత్రి 9:30 సమయంలో పొలం నుండి ఇంటికి కాలినడకన నడుచుకుంటూ వస్తుండగా మాడ్గుల, ఆమనగల్ వెళ్లే రహదారి మధ్యలో కలకొండ గేటు వద్దకు రాగానే ఆమనగల్ వైపు నుండి వస్తున్న ఓర్సు సురేష్ అనే వ్యక్తి మోటార్ సైకిల్ నెంబర్ టిఎస్ 07 జిక్యు 5125 గల వాహనం అతివేగంగా అజాగ్రత్తగా నడుపుకుంటూ వచ్చి శ్రీశైలం వెనక నుండి ఢీ కొట్టాడు. అతని తలకు గాయమై ఎడమ కాలు విరగడంతో బాధితుని తండ్రి తాటికొలు యాదయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు సిఐ వేణుగోపాలరావు వెల్లడించారు.

# "మసీద్ బండ కుడికుంట చెరువు %డ% గోపీ చెరువు శుభ్రతా పనుల ప్రారంభం!"




శేరిలింగంపల్లి,మార్చి 28 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - శేరిలింగంపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు మారబోయిన రవి యాదవ్ కృషితో మసీద్ బండ కుడికుంట చెరువు మరియు గోపీ చెరువు శుభ్రతా పనులు ప్రారంభమయ్యాయి. మసీద్ బండ మరియు గోపీ నగర్ ప్రాంతంలో నివసించే వేలాది ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, మేము కొన్ని రోజుల క్రితం ఈ చెరువుల వద్ద నిరసన తెలిపాము. తర్వాత జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ మరియు ఇతర అధికారులకు వినతి పత్రం సమర్పించాము. అధికారులు స్పందించి, మారబోయిన రవి యాదవ్ , బీఆర్ఎస్ నాయకులు మరియు జిహెచ్ఎంసి అధికారులు కలిసి చెరువుల శుభ్రత, గుర్రపు డెక్కా తొలగింపు పనులను ప్రారంభించారు. గ్రేటర్ హైదరాబాద్ బీఆర్ఎస్ ఎక్స్-వైస్ ప్రెసిడెంట్ మారబోయిన రవి యాదవ్ గారు పనుల పరిశీలన కోసం చెరువులకు వెళ్లి, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. మసీదు బండ కుడికుంట చెరువులో బతుకమ్మ, వాకింగ్ ట్రాక్ నిర్మించి మా డిమాండ్లను జీహెచ్ఎంసీ అధికారులు నెరవేరుస్తారని ఆశిస్తున్నాం. గోపి చెరువు ప్రాంతంలో సీసీ కెమెరాలు, వీధి దీపాలు ఏర్పాటు చేయండి. "తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజల సమస్యలపై ఏ మాత్రం దృష్టి పెట్టడం లేదు. ఈ సన్యాసి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రాష్ట్రాన్ని నాశనం చేస్తోంది. 2028లో బీఆర్ఎస్ ప్రభుత్వం తప్పనిసరిగా వస్తుంది. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఏ సమస్య అయినా పరిష్కరించడానికి నేను సిద్ధంగా ఉన్నాను. శేరిలింగంపల్లి ప్రజలు ఎప్పటికీ నా హృదయంలో ఉంటారు!". ఈ కార్యక్రమం లో కే ఎన్. రాములు, రవికుమార్, గడ్డం శ్రీనివాస్, కొండగల్ శ్రీనివాస్, స్వామినాథ్, మల్లేష్ ముదిరాజ్, కే. వెంకటాచారి, రామ దేవి, ఆశ మరోజు, స్వరూప, సుజాత, అనిత రట్టి , దివ్య , బుయ్య మలేష్ గౌడ్, సాయి నందన్ ముదిరాజ్, గంగాధర్ గౌడ్, సత్యనాధ్ గౌడ్, మున్నా , సురేష్ యాదవ్, శ్రీకాంత్ యాదవ్, విష్ణువర్ధన్ చర్య, మహేష్, సంపత్ యాదవ్, గద్ద మహేష్, అనిల్ యాదవ్, మహేష్ యాదవ్, ఎం. సాయి, ప్రవీణ్ యాదవ్, శ్రీశైలం యాదవ్, వెంకటేష్ యాదవ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సి, ఎస్టీ కమిషన్ ను ఆశ్రయంచే బాధితులకు సత్వర న్యాయం జరిగేల చుడాలి

**- రత్న సాన్వి వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపకులు సత్యరాజ్ ఉపారపు**



బోథ్ నియోజకవర్గ ప్రతినిధి మర్చి 28 ( నిజం చెపుతాం ) : ఎస్సి, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో బాధితులకు సత్వర న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని రత్న సాన్వి వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపకులు సత్యరాజ్ ఉపారపు అన్నారు. ఎస్సి ఎస్టీ కమిషన్ బృందం ఆదిలాబాద్ జిల్లా లో పర్యటించిన సందర్భంగా రాష్ట్ర ఎస్సి ఎస్టీ కమిషన్ చైర్మన్ శ్రీ బక్కి వెంకటయ్య గారిని శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందించి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్సి ఎస్టీ కేసుల్లో బాధితులకు పరిహారం అందించడంలో వేగ వంతంగా చర్యలు చేపట్టాలని,రోజు రోజు కు దళిత, గిరిజన మహిళ లపై దాడులు, అత్యాచారాలు, హత్యలు పెరిగి పోతున్నాయని వీటిని నిర్మూలించడానికి కృషి చేయాలని అన్నారు.ఎస్సి ఎస్టీ కమిషన్ ను ఆశ్రయించిన ప్రతి దళిత గిరిజనులకు న్యాయం జరిగేలా కమిషన్ కృషి చేయాలని వారు కోరారు

# సీపీఎం రాష్ట్ర కార్యదర్శి ని కలసిన కేవీపీయస్ జిల్లా కమిటీ



ఆదిలాబాద్ మర్చి 28( నిజం చెపుతాం ) : సీసీఐ సాధన కమిటీ ఆధ్వర్యంలో లో నిర్వహించిన భారీ బహిరంగ సభకు విచ్చేసిన సిపిఎం రాష్ట్రా కార్యదర్శి జాన్ వేస్లీ మరియు కేవీపీయస్ రాష్ట్ర కార్యదర్శి స్కైలాబ్ బాబు ని ఆదిలాబాద్ జిల్లా కుల వివక్ష పోరాట సమితి కమిటీ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిశారు.కేవీపీయస్ రాష్ట్ర కార్యదర్శి మాట్లాడుతూ కుల వివక్ష పైన ఎల్లప్పుడూ నిరంతరం పోరాటం చెయ్యాల్సిన అవసరం ఉందని ప్రపంచం ముందుకు వెళు తున్న అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తున్న ఇంకా కులం అనే పోకడలు లేదని కుల అహకారం హత్యలు జరగడం చాలా దారుణం అని దీనికి వ్యతిరేకంగా కేవీపీయస్ ముందుకు వెళ్లాలని వారికీ దిశ నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమం లో సిపిఎం జిల్లా కార్యదర్శి దర్శనల మల్లేష్ కేవీపీయస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శి జితేందర్ ప్రవీణ్ జిల్లా కమిటీ సభ్యులు గంగన్న ప్రేమేందర్ తదితరులు పాల్గొన్నారు

# కల్యాణ లక్ష్మి, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**- నా ఆలోచన ఎల్లప్పుడూ నియోజకవర్గ అభివృద్ధిపైనే ఉంటుందని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,తెలిపారు..**



షాద్ నగర్ నిజం చెపుతాం మార్చి 28 షాద్ నగర్ ఫరూఖ్ నగర్ ఎంపీడీఓ కార్యాలయం. సమావేశం మందిరంలో ఏర్పాటు చేసిన కల్యాణ లక్ష్మి, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి గౌరవ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగాఎంపీడీఓ సమావేశ మందిరంలో కొందుర్గ్ ,చౌదర్ గూడెం,కొత్తూర్, కేశం పెట్ ,నందిగామ మండలానికి సంబందించిన 218 మంది కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు 2కోట్ల 18 లక్షల 5288 రూపాయల విలువ గల చెక్కులను అలాగే ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో 65 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు 24 లక్షల 5 వేలరూపాయల విలువగల చెక్కులను మొత్తం. 2 కోట్ల 42లక్షల 30,288 రూపాయల విలువగల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.

# రైతులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలి

**- తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఏఐకేఎస్ జిల్లా కార్యదర్శి.కొండు బానేష్**



ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో మార్చ్ 28 (నిజం చెప్పుతాం)రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి. లాల్ కుమార్ మాట్లాడుతూ. మంచిర్యాల జిల్లా కేంద్రంలోని బస్టాండ్ ముందు నరేంద్ర మోడీ దిష్టిబొమ్మ దగ్ధం చేసిన రైతు నాయకులు మార్చి 28/2025 న(సంయుక్త కిసాన్ మోర్చా) ఎస్ కే ఎం ఆధ్వర్యంలో జాతీయ కమిటీ పిలుపులో భాగంగా పంజాబ్ రాష్ట్రంలో చండీగఢ్ లో పలు రైతు సమస్యల సాధన కై ఆందోళన చేస్తున్న రైతులపై పంజాబ్ రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం అణిచివేత విధానాన్ని మానుకోవాలని భగవంత్ మాన్ ప్రభుత్వం రాష్ట్రంలో రైతు నేతలు జగ్జీత్ సింగ్ ధలే వాల్. సర్వాన్ సింగ్ పాందేర్ తో పాటు సుమారు 500 మంది రైతులను అరెస్టు చేసిందని అరెస్టులను ఖండిస్తూ రైతులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని లేకుంటే దేశవ్యాప్తంగా రైతు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేయడం జరుగుతుందని వారు కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రత్నం తిరుపతి రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షులు. శ్రీనివాస్. మల్లయ్య. నరాల ప్రహ్లాద్. కంబాల చందు. గజ్జల వెంకన్న. కాల్వ రాగులయ్య. చీకటి భీమేష్. తదితరులు పాల్గొన్నారు.

# హరి హర క్షేత్ర ఆలయ పునర్ నిర్మాణములో మొదటి అంతస్తు స్లాబ్ కు ఎమ్మెల్యే, కార్పొరేటర్ల చేయూత





మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మార్చ్ 28 (నిజం చెబుతాం)హరిహర క్షేత్రం శ్రీ చిలుకశ్వేర అంజనేయు స్వామి దేవాలయం గాయత్రి మాత ఉప ఆలయముల పున్నరునిర్మాణం పనుల్లో భాగంగా నిన్న స్లాబ్ వేయడం జరిగింది. అత్యంత పురాతనమైన దేవాలయం చిల్కానగర్ లోని ప్రధాన ఆలయం శివాలయం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నిర్మాణం పనులు ఆలయకమిటీ ఆధ్వర్యంలో వేగంగా జరుగుతున్నాయి. ప్రస్తుతం మొదటి అంతస్తు స్లాబ్ పూర్తి అయ్యాంది. ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి స్లాబ్ కు అవసరమ్కెన ఆర్ ఎం సీ కాంక్రీట్ అందించారు. చిల్కానగర్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ స్లాబ్ కు అవసరమ్కెన స్టీల్ ఇచ్చారు అలాగే ఆలయ నిర్మాణం కోసం ఎంతోమంది దాతలు ముందుకు వచ్చి విరాళాలు ఇచ్చారు. వారి అందరికీ ఆలయకమిటీ తరుపున చిల్కానగర్ గ్రామ ప్రజల తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియచేస్తున్నాము. ఇప్పటివరకు ఒక కోటి రూపాయల వ్యయంతో మొదటి అంతస్తు స్లాబ్ పనులు పూర్తి అయ్యాయి. ఇంక ముఖ్యమైన ఘట్టం రాతి కట్టడంతో ఆలయముల నిర్మాణం జరుగనున్నది. అందకు దాదాపు 10 కోట్లు ఖర్చు అంచనా కావున ఈ ఆలయ నిర్మాణం కోసం దాతలు ముందుకు రావాలని విజ్ఞప్తి. రాబోయే రోజుల్లో చిల్కానగర్ లోని ప్రతి గడపకు ఆలయకమిటీ సభ్యులు వస్తారు అందరూ పెద్ద మనసుతో విరాళం అందించి గుడి పున్నరునిర్మాణంలో భాగస్వాములవ్వండి. ఆలయకమిటీకి సహకరించిన వారందరికీ ధన్యవాదాలు. ఈకార్యక్రమంలో ఆలయకమిటీ అధ్యక్షులు దాసరి కృష్ణ, ప్రధాన కార్యదర్శి గోనె శ్రీకాంత్, ఆలయ కమిటీ సీనియర్ సభ్యులు గ్రామ పెద్దలు శుంభ ప్రసాద్, బూరుగుల రమేష్ గౌడ్, గోనె అంజయ్య, అమృత్ రావు, ఆడెపు అంజయ్య, జెల్లి మెహన్, దేవసాని బాలచందర్, సిద్ధిరాజు,పి.గౌరయ్య , అంబటి జగదీష్, మొట్టే రమేష్, ఆర్.బలరాం, పాల్వంచ విఠల్ ,దాసరి శ్రీనివాస్, ముక్కల రామకృష్ణ, గోపాల్ రెడ్డి, కొంపల్లి రవీందర్, ఎస్.చంద్రయ్య, కొంపల్లి బాలరాజు, బి.కృష్ణ, కావాలి నర్సింహ్మా, వీరారెడ్డి, ఎన్.రాంచందర్, స్వామి యాదవ్, ఈ. రవీందర్ రెడ్డి, పున్నం రాజు, మధుసూదన్ రెడ్డి, పిట్లల నరేష్, అంజి గౌడ్, పల్లె నర్సింగ్ రావు, పారుపాటి రాంరెడ్డి, విద్యసాగర్, పిట్లల శ్రీరాములు, పైడిపాల సాయిలు, దండు అంజయ్య, వాసు, ఉమేష్ సింగ్, ఎస్. ప్రసాద్, శ్రీనివాస్ రెడ్డి, అశోక్ చారి, కొంపల్లి రాజు, మల్లేష్, బొల్లం లక్ష్మణ్, గుర్రాల మల్లేష్, కృష్ణ ముదిరాజ్, మడిపడిగే శ్రీనివాస్, పెరుమాళ్ శివ, సునీల్ నాయక్, యం. శ్రీనివాస్ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి





మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ మార్చ్ 28 (నిజం చెబుతాం)విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని విద్యార్థులు కష్టపడి చదివి సమాజానికి తల్లిదండ్రుల కు మంచి పేరు తీసుకురావాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు.శుక్రవారం మీర్ పేట హౌసింగ్ బోర్డు డివిజన్ పరిధిలోని అన్నపూర్ణ కాలనీలో గల శ్రీ నికేతన్ ప్లే స్కూల్ లో జరిగిన గ్రాడ్యుయేట్ డే సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాల్లో ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. విద్యార్థులకు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని ఆయన తెలిపారు.ఎంబీబీఎస్ సాధించిన వారికి తానే స్వయంగా ఫీజు మొత్తం చెల్లిస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మీర్ పేట హౌసింగ్ బోర్డు డివిజన్ కార్పొరేటర్ ప్రభుదాస్ మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్ నరసింహ టిఆర్ఎస్ పార్టీ నాయకులు నెమలి రవి, ఉస్మాన్ ,కాలనీ ప్రెసిడెంట్ నర్సింహా బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రారే ఆటిరే నీ ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే





మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మార్చ్ 28 (నిజం చెబుతా%శీ%)మీర్ పేట హౌసింగ్ బోర్డు కాలనీ డివిజన్ అన్నపూర్ణ కాలనీ ఎం ఎస్ బిర్యానీ దగ్గర నూతనంగా ఏర్పాటు చేసిన రారే ఆటిరే బట్టల షాప్ నీ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఈ సందర్భగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు వ్యాపార రంగంలో రాణించాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి , మీర్ పేట హౌసింగ్ బోర్డు డివిజన్ కార్పొరేటర్ ప్రభుదాస్, టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయి జెన్ శేఖర్ నెమలి రవి తదితరులు పాల్గొన్నారు.

# కులాంతర వివాహం చేసుకున్న జంటలకు ఫిక్స్డ్ డిపాజిట్ బాండ్ ల పంపిణీ



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మార్చి 28 (నిజం చెబుతాం )నాచారం డివిజన్ ఎర్ర గుంట కి చెందిన విజయ్ కుమార్ లక్ష్మీ వెంకటేష్ శ్రీదేవి కులాంతర వివాహం చేసుకున్నారుఇద్దరు జంటలకు షెడ్యూల్డ్ కులాల నుండి మంజూరు అయినా 2 లక్షల 50 వేల రూపాయల చెక్కులను ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి డాక్టర్ ఏ ఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో వారికి అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ గ్రేటర్ నాయకులు సాయి జెన్ శేఖర్, ఏ ఎస్ డబ్ల్యు ఓ ఎస్ సీ డిపార్ట్మెంట్ పాండు తదితరులు పాల్గొన్నారు.

# ఇఫ్తార్ విందులో చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీత పవీణ్ ముదిరాజ్





మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మార్చి 28( నిజం చెబుతాం)గురువారం సాయంత్రం లిచిల్కానగర్ డివిజన్లోని లోని మస్జీద్ యీ నూర్ యీ మదిన అధ్యక్షులు అనిఫ్ బాయ్ వారి కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్న చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ మెంబర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ఏదుల్లా కొండల్ రెడ్డి, కోకొండ జగన్, ఫోటో బాలు, ఎండి అల్తాఫ్, ఎండి తాయర్ బాయ్, ఎండి షఫీ, ఎండి మహమ్మద్, మైనార్టీ సోదరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఉప్పల్ నియోజకవర్గం లో బి ఆర్ ఎస్ పార్టీ ని వీడుతున్న నేతలు కార్యకర్తలు..

**- కాంగ్రెస్ లో భారీ ఎత్తున చేరికలు**

**- రామంతాపూర్ లో భారీ ఎత్తున కాంగ్రెస్ పార్టీ లో చేరారు.**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మార్చి 28 (నిజం చెబుతాం) రామంతాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో భారీ సంఖ్యలో చేరారు.పార్టీలో చేరిన వారికి పరమేశ్వర్ రెడ్డి, పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యంలో ప్రజాపాలన నడుస్తుందని ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న ఆరు గ్యారంటీల అమలతో అన్ని పార్టీల దృష్టి కాంగ్రెస్ వైపు మళ్లిందన్నారు. కే. స్వామి, అంబటి కిట్టు,నరసింహులు,చల్లా రావు,నాగి రెడ్డి, షాగా అరవింద్ ,శంబు లింగం కార్తీక్ ,నరేష్ ,నాగరాజు, వెంకటయ్య, నరసింహ, జనుముల్రి, శోభ, మహేశ్, సాయి యాదవ్, ఉదయ్ యాదవ్, చార్రీ, లక్ష్మణ్, బాగీషు, సరికొండ , సంధ్య రాణి ,సుచిత్ర ,చిన్న కుమారి , సింధు ,లస్సియా లక్ష్మి , ఉష , లత , హైమావతి తదితరులు పార్టీలో చేరారు, ఈ కార్యక్రమం లో డివిజన్ అధ్యక్షులు రఫీక్ ,వల్లపు శ్రీకాంత్ యాదవ్ ,సతీష్ గౌడ్ ,సందీప్,గరిక సుధాకర్ ,భాస్కర్ ,శగా శ్రీధర్ , గోల్సుల స్వామి ,అంబికా ,శోభ ,నాగ మల్లయ్య ,శంకర్ గౌడ్ ,ఉపేందర్ రెడ్డి,లూకాస్, బెస్త భాస్కర్,కాశీం గౌడ్, రాంచందర్, శంకర్ గౌడ్, నాగరాజు, పాల్గొన్నారు

# రోడ్డు భద్రత నియమాల పై అవగాహన. ఏఎస్ఐ. ఆంజనేయులు





నారాయణపేట జిల్లా ప్రతినిధి మార్చి 28 ( నిజం చెపుతాం)వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని, లేనియెడల చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఏఎస్ఐ. ఆంజనేయులు వాహనదారులకు తెలిపారు. జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకునారాయణపేట జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా లో శుక్రవారం వాహనదారులకు రోడ్డు భద్రత నియమాలపై ఏఎస్ఐ ఆంజనేయులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని, వాహనదారులు వాహనాలకు సంబంధించిన అన్ని ధ్రువపత్రాలు కలిగి ఉండాలన్నారు. ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలు పాటిస్తే రోడ్డు ప్రమాదాలని చాలావరకు నివారించవచ్చని సూచించారు. వాహనదారులు రాష్ డ్రైవింగ్ చేయరాదని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించాలని, మితిమీరిన వేగంతో వాహనాలు నడపరాదని, త్రిబుల్ రైడింగ్ చేయరాదు అని అన్నారు. వాహనాలు నడిపే సమయంలో కుటుంబ సభ్యులను దృష్టిలో ఉంచుకొని వాహనాలు నడిపితే చాలావరకు రోడ్డు ప్రమాదాలను నివారించే అవకాశం ఉంటుం దన్నారు. ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలు పాటించి సురక్షితంగా తమ గమనస్థానాలకు చేరుకోవాలని ఏఎస్ఐ. తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబంది, వాహనదారులు పాల్గొన్నారు.

# నీటి నిల్వలను కాపాడి భవిష్యత్తు తరాలకు అందించాలి







**- సేవ్ వాటర్.. సేవ్ లైఫ్ అందరి నినాదం కావాలి**

**- కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి**

**- ఉప్పల్ లో ఘనంగా వరల్డ్ వాటర్ డే కార్యక్రమం,**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మార్చ్ 28( నిజం చెబుతాం) నీటి నిలువలను కాపాడుతేనే భవిష్యత్ తరాలకు నీటిని అందించిన వారిగా మిగులుతామని ఉప్పల్ కార్పొరేటర్ మందుమూల రజిత పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. నీరు అనేది భవిష్యత్తులో అత్యంత విలువైనదిగా మారే ప్రమాదం ఉందని తెలిపారు. నీటిని ఎంత పొదుపుగా మనం వాడుకుంటే.. భవిష్యత్ తరాలకు అంత నీటిని అందించిన వారిగా చరిత్రలో మిగిలిపోతామన్నారు. వరల్డ్ వాటర్ డే ను పురస్కరించుకొని ఉప్పల్ డివిజన్ కార్పొరేటర్ కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి, వాటర్ వర్క్స్ అధికారులు ఉప్పల్ లోని కచ్చేరి ప్రభుత్వ పాఠశాలలో పలు కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రజితపరమేశ్వర్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. సేవ్ వాటర్.. సేవ్ లైఫ్ అనేది అందరి నినాదం కావాలన్నారు. భూమి పైన గాలి ఎంత ముఖ్యమో.. నీరు కూడా అంతే ముఖ్యమన్నారు. ప్రతి ఒక్కరూ నీటి నిల్వలు కాపాడుకునే విషయంలో ప్రతి ఇంటి దగ్గర ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు.ఈ సందర్భంగా ఇంకుడు గుంతను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో వాటర్ వర్క్స్ అధికారి డీజీఎం రజనీకాంత్ రెడ్డి, సత్యనారాయణ ఉప్పల్ డివిజన్ అధ్యక్షుడు బాకారం లక్ష్మణ్,సల్ల ప్రభాకర్ రెడ్డి, పాలడుగు లక్ష్మణ్, సోమ్ బాలమణి, నాగారం వెంకటేష్ మాసెట్టి రాఘవేంద్ర, పూజారి హనుమంతు, మధు చారి, ముదిగొండ రవి, మంద సుమన్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, మహేందర్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి,హరి యాదవ్, శ్రీకాంత్ ముదిరాజ్, గిరి ముదిరాజ్, బాబి, పాల్గొన్నారు